TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 41 | ఆదివారం 05-10-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## సీనియర్ జర్నలిస్ట్ టీజేఎస్ జార్జ్ కన్నుమూత

**బెంగళూరు, అక్టోబరు 4:**
సీనియర్ జర్నలిస్ట్ టీజేఎస్ జార్జ్ బెంగళూరులో శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో కన్నుమూశారు. వయోభారం, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న జార్జ్(97) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. బెంగళూరులో ఆదివారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహిస్తామని ఆయన కుమార్తె శిబా తెలిపారు. 1938, మే 7న కేరళలో జన్మించిన జార్జ్.. 1950లో ఫ్రీ ప్రెస్ జర్నల్ ద్వారా బొంబాయిలో పాత్రికేయ వృత్తిలో ప్రవేశించారు. సుదీర్ఘకాలం ఇండియన్ ఎక్స్‌ప్రెస‌లో కొనసాగారు. సుమారు రెండున్నర దశాబ్దాలపాటు 'పాయింట్ ఆఫ్ వ్యూ' పేరిట కాలమ్స్ రాశారు. 2007లో కన్నడ రాజ్యోత్సవ పురస్కారం, 2011లో పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు.

## ప్రశాంత్ కిశోర్ పొలిటికల్ బ్రోకర్

**ఆయన జేజమ్మ దిగివచ్చినా ఆపలేరు**

**పీకేపై కాంగ్రెస్ నేతల మండిపాటు**

**హైదరాబాద్, అక్టోబరు 4:** తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి తీరతానన్న మాజీ ఎన్నికల వ్యూహకర్త, జన్‌సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్‌పై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ప్రశాంత్ కిశోర్ ఒక పొలిటికల్ బ్రోకర్ అని, భ్రమల్లో బతికే విఫల రాజకీయ నాయకుడని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. తనను మించిన తెలివి గలవారు దేశంలోనే లేరనే భ్రమతో పీకే రాజకీయ విశ్లేషణలు చేస్తారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని, ప్రశాంత్ కిశోర్ జేజమ్మ దిగివచ్చినా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ప్రశాంత్ కిశోర్ ఇటీవల ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బిహార్ డీఎన్ఏ నాసిరకమంటూ బిహార్ ప్రజలను రేవంత్‌రెడ్డి అవమానించారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌తో పోల్చుకుంటూ రేవంత్‌రెడ్డి 2023లో ఈ వ్యాఖ్యలు చేశారని తెలిపారు.

# స్థానిక ఎన్నికలు జరుగుతాయా.. లేదా.. ?

**స్థానిక ఎన్నికలు జరుగుతాయా? లేదా?**

**ఖర్చుపై ఆశావహుల డైలమా**

**అత్యధిక చోట్ల దసరా దావత్‌లకూ దూరమే**

**కొన్నిచోట్ల కోర్టు తీర్పు తర్వాత ఇస్తామని హామీ**

**కోర్టుల్లో పిటిషన్లు దాఖలు కావడమే కారణం**

**ఏం జరుగుతుందో తెలియక ఆచితూచి అడుగులు**

**షెడ్యూలు వచ్చినా కనిపించని 'లోకల్ జోష్'**

**మరోవైపు.. సిద్ధమవుతున్న అభ్యర్థుల జాబితాలు**

**ఏకగ్రీవం చేసుకునేందుకు కొన్నిచోట్ల యత్నాలు**




**హైదరాబాద్, అక్టోబరు 4 :** స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వచ్చిందంటే చాలు.. గ్రామాల్లో ఆ జోషే వేరు! అప్పటి వరకూ ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుంది. ప్రజలు కూడా పార్టీల వారీగా గ్రూపులు కడతారు! ఖర్చు విషయంలో ఆశావహులు తగ్గేదే లేదన్నట్టు పెడుతుంటారు. షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి ఎన్నికల తంతు పూర్తయ్యే వరకు అస్సలు వెనుకాడరు. కానీ, ఈసారి పరిస్థితులు ఇందుకు కొంత భిన్నంగా ఉన్నాయి. ఆశావహులు.. తమకే టికెట్ వస్తుందని అనుకుంటున్నవారు.. అభ్యర్థి తానేనని కొంతవరకూ ఖరారైన వారిలోనూ ఒక రకమైన డైలమా కనబడుతోంది. ఖర్చు విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. నిజానికి, షెడ్యూల్ విడుదలైన తర్వాత దసరా రావడంతో రాజకీయ దావత్‌లు ఎక్కువగా ఉంటాయని అంతా భావించారు. కానీ, ఈసారి కొన్నిచోట్ల దావత్‌లు గట్టిగా జరిగితే.. మరికొన్నిచోట్ల 'ఇంకా సమయం ఉందిగా' అనే మాటతో సరిపెట్టేశారు. ఇందుకు కారణం.. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో రిజర్వేషన్లు మారడం, సుప్రీం కోర్టు, హైకోర్టుల్లో పిటిషన్లు దాఖలు కావడం.. రెండు, మూడ్రోజుల్లో వాటిపై విచారణలు ఉండడమే. విచారణల తర్వాత కోర్టులు ఏం తీర్పునిస్తాయో చూసి, ముందుకెళ్తే బాగుంటుందని నాయకులు భావిస్తున్నారు. ఈ కారణంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో జోష్ కనబడడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి, రిజర్వేషన్లు మారడంతో తమకే టికెట్ వస్తుందనుకున్న వారికి నిరాశ ఎదురైంది. వాళ్లు చప్పుడు చేయడం లేదు. రిజర్వేషన్ల మార్పుతో టికెట్ తమకే వస్తుందనుకుంటున్న వారు కూడా కోర్టు విచారణల నేపథ్యంలో అడుగు ముందుకు వేయడం లేదు. ఖర్చు పెట్టకపోతే ఓటర్లు ఎటువైపు వెళ్తారోననే ఆందోళన ఒకవైపు.. ఇప్పుడే ఖర్చు చేస్తే కోర్టుల్లో తీర్పు వచ్చాక పరిస్థితి ఏమిటోననే భయం మరోవైపు వెన్నాడుతున్నాయి. ఓటర్లు తమవైపు చూస్తున్నారని, కోర్టు తీర్పుల్లో ఏం జరుగుతుంది? ఖర్చు చేయాలా వద్దా!? అంటూ పార్టీ కార్యాలయాలకు ప్రశ్నలు ఎదురవుతున్నాయని ఓ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడొకరు చెప్పారు. కొన్నిచోట్ల మాత్రం ఓటర్లు చేజారిపోకుండా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ రాత్రి సమావేశాలు మొదలయ్యాయి. వీటిలో ఖర్చే ప్రధానంగా చర్చకు వస్తోందని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలానికి చెందిన ఓ పార్టీ నాయకుడు చెప్పారు. ఉత్తర తెలంగాణలో కొన్నిచోట్ల ఖర్చులు మొదలుపెట్టగా, దక్షిణ తెలంగాణలో మోస్తారుగానే ఉంది. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో మధ్యస్థంగా ఉంది. మరి కొన్నిచోట్ల ఏకగ్రీవాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**పార్టీలవారీగా అభ్యర్థుల జాబితాలు**

స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార, విపక్షాలు అభ్యర్థుల జాబితాల రూపకల్పనలో నిమగ్నమయ్యాయి. ఆయా స్థానాలవారీగా 5 వరకు పేర్లను పంపాలని డీసీసీలకు పీసీసీ సూచించింది. బీఆర్ఎస్ కూడా క్షేత్రస్థాయిలో బలమైన అభ్యర్థుల కోసం అన్వేషిస్తోంది. గతంలో పార్టీ కోసం పని చేసిన వారు, బలంగా ఉన్నవారి కోసం చూస్తోంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలని బీజేపీ భావిస్తోంది. అవసరమైన కసరత్తును ప్రారంభించింది. ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత నెలకొన్నా.. వచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదనే ఉద్దేశంతో జాబితాల్లో తమ పేరు ఉండేలా కొంతమంది ప్రయత్నాలు చేసుకుంటున్నారు. నియోజకవర్గ కేంద్రాల్లోని ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలన్నీ ఆశావహులతో నిండిపోతున్నాయి. మరోవైపు పొత్తుల కోసం కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**ఆ జోష్ లేదు.. జెండాల ఆర్డర్లు లేవు**

స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ వచ్చిందంటే ఆ ఉత్సాహం, జోష్ చెప్పలేని స్థాయిలో ఉండేదని, ఈసారి అది కనిపించడం లేదని ఖమ్మంలోని ఓ ప్రింటింగ్ ప్రెస్ యజమాని చెప్పారు. షెడ్యూల్ వచ్చినప్పటి నుంచే కరపత్రాలు, ఫ్లెక్సీలు, జెండాలు, కండువాల కోసం నాయకులు వచ్చేవారని, ఆర్డర్లు రావడంతో తమకు ఊపిరి సలపనంత పని ఉండేదని, ఈసారి ఊహించిన స్థాయిలో ఆర్డర్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# అ..శాంతిలో ట్రంప్!

**నోబెల్ బహుమతి కోసం ఆరాటం**

**తనను కాదంటే అమెరికాను అవమానించినట్టేనని వింత వాదన**



**వాషింగ్టన్, అక్టోబరు 4 :** 'నాకు శాంతి నోబెల్ ఇవ్వాల్సిందే' అంటూ హూంకరింపు... 'అయినా, నాకెందుకు ఇస్తారులే..' అంటూ నిష్ఠూరాలు.. 'ఇన్ని యుద్ధాలు ఆపిన మరో మొనగాడు లేడు' అంటూ ప్రగల్భాలు.. 'కానీ, ఆ బహుమతి ఎప్పటికీ నాకివ్వరు' అంటూ నిరాశ పలుకులు.. ఇదీ కొన్ని నెలలుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరస.. ప్రపంచంలో శాంతిని సాధించినవారి కోసం ఏర్పాటుచేసిన శాంతి నోబెల్ విజేతను ఈ నెల 10వ తేదీన ప్రకటిస్తారు. ఆ టెన్షన్‌తో ట్రంప్ మరింత అశాంతితో రగిలిపోతున్నారు. ఏమైనా ఈసారి దానిని దక్కించుకోవాలని ఆరాటపడిపోతున్నారు. తాజాగా ట్రంప్ రూపొందించిన శాంతి ప్రణాళికకు ఇజ్రాయెల్, హమాస్ పాక్షికంగా తలూపడంతో ఆయనకు ఇక పట్టపగ్గాలు లేకుండాపోయాయి. 'శాంతి నోబెల్'పై ప్రకటనల్లో దూకుడు పెంచేశారు. "నాకు శాంతినోబెల్ ఇవ్వాల్సిందే. లేదంటే అమెరికాను ఘోరంగా అవమానించినట్టే"నని తాజాగా ట్రంప్ సెలవిచ్చారు. గాజా కూడా కొలిక్కి వస్తే, మొత్తం ఎనిమిది యుద్ధాలను తాను ఆపినట్టు అవుతుందని తెలిపారు. వర్జీనియాలోని క్వాంటికోలో సైనికాధికారులతో ట్రంప్ తాజా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాంతి నోబెల్ ప్రస్తావన వచ్చింది. "గాజాలో శాంతి సాధించాం. అక్కడ వివాదం పరిష్కారమైయినట్టే" అని ట్రంప్ అభిప్రాయపడ్డారు. హమాస్, ఇజ్రాయెల్, అరబ్ రాజ్యాలు, ముస్లిం దేశాలు.. అన్నీ తన శాంతి ప్రతిపాదనకు అంగీకరించాయని తెలిపారు. ఒకవేళ హమాస్ తోక జాడిస్తే అదే ఆసంస్థకు ఆఖరిరోజు అవుతుందని చెప్పి దారికి తెచ్చానని పేర్కొన్నారు. 'ఇది అద్భుతం.. అమోఘం' అంటూ తన జబ్బ తానే చరుసుకున్నారు. అంతలోనే ఆయన దిగాలుపడిపోయారు. "ఇంత చేశాం. గతంలో ఎవరూ ఇన్ని యుద్ధాలు ఆపలేదు. నేను ఇంత గొప్ప పని చేశాను. మరి.. నాకు శాంతినోబెల్ వస్తుందా అంటే.. కచ్చితంగా రాదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇలాంటి చరిత్ర ఏదీ లేని ఎవరో అనామకుడికి, లేదంటే.. ఇన్ని యుద్ధాలు ఆపిన ట్రంప్ మెదడు పనితీరుపై పరిశోధన చేసే రచయితలకు శాంతి నోబెల్ ఇస్తారంటూ నిష్ఠూరాలాడారు. అయినా, చూద్దాం, ఏం జరుగుతుందోనంటూ ఒకింత ఆశాభావం కూడా ఈ భేటీలో ఆయన కనపరిచారు. "నా కోసం శాంతి నోబెల్ కోరడం లేదు. నాకు అవసరం లేదు కూడా. కానీ, అమెరికాకు ఈ గౌరవం దక్కాలి' అన్నారు. ఎనిమిదో యుద్ధం ఆగిపోతే సహజంగానే ఆ గౌరవానికి అర్హత పొందినట్టేనని ధీమా వ్యక్తంచేశారు. "నావి వట్టి నోటి మాటలు కాదు. ఇలాంటి వ్యవహారాలు ఎలా ముడిపడతాయనేది, జీవితమంతా వాటితోనే గడిపిన నాకే బాగా తెలుస్తుంది" అని ట్రంప్ సెలవిచ్చారు. ప్రతిష్ఠాత్మకంగా భావించే నోబెల్ బహుమతుల ప్రదానోత్సవానికి వేళయింది. సాహిత్యం.. అర్థికశాస్త్రం.. భౌతిక శాస్త్రం... రసాయన శాస్త్రం.. వైద్యశాస్త్రం.. శాంతి.. ఇలా ఆరు విభాగాల్లో అవార్డులను ప్రకటించే కార్యక్రమం వచ్చే వారం నుంచి మొదలుకానుంది. ప్రముఖ శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్ నుంచి విశ్వమాత మదర్ థెరెసా వరకు.. గౌరవించి ఈ అవార్డులు తమ గౌరవం పెంచుకున్నాయి. ట్రంప్ 2018లో తొలిసారి అధ్యక్షుడు అయినప్పటినుంచీ శాంతి నోబెల్ కోసం ఆయన పేరును పలువురు అమెరికన్లు, విదేశీ నేతలు ప్రతిపాదిస్తూ వస్తున్నారు. చివరిగా గత డిసెంబరులో ఓ రిపబ్లికన్ సభ్యురాలు ఆయన పేరును ఈ అవార్డుకు సూచించారు.

# క్షేత్రస్థాయి సర్వే తర్వాతే అభ్యర్థుల ఎంపిక

**స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, అక్టోబరు 4:**
ప్రతి నియోజకవర్గంలో క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించిన తర్వాతే స్థానిక సంస్థల అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిలతో ఆయన సమావేశమై సమీక్ష నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికపై ఎమ్మెల్యేలు, ఇంచార్జిల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని, తుది నిర్ణయం మాత్రం పార్టీ అధిష్టానం తీసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకే స్థానిక సంస్థల టికెట్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో ఆయన శనివారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో చర్చించారు. నాయకుల మధ్య సమన్వయ లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నక్సల్స్‌తో చర్చల్లేవ్.. లొంగిపోండి..

**అమిత్‌షా హెచ్చరిక**

జగదల్పూర్: నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షామరోసారి స్పష్టం చేశారు. లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు.'కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా



బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

# సిటీ బస్సుల్లో చార్జీల బాదుడు

**గ్రేటర్ హైదరాబాద్‌లో తిరిగే సిటీ బస్సుల టికెట్ల ధరలు పెంపు.. స్టేజీల వారీగా రూ.5-10 మేర మోత**

**ఆర్డినరీ, మెట్రో సహా అన్ని రకాల బస్సులకు వర్తింపు**

**సిటీ ఆర్డినరీలో ఇకపై కనీస టికెట్ ధర రూ.15**

**సోమవారం నుంచి అమలులోకి కొత్త చార్జీలు**

**టీజీఎస‌ఆర్టీసీ ప్రకటన**




**హైదరాబాద్ సిటీ, అక్టోబరు4:** గ్రేటర్ హైదరాబాద్‌లో సిటీ బస్సుల టికెట్ చార్జీలు పెంచుతున్నట్టు టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సహా అన్ని రకాల బస్సుల్లో టికెట్ ధరలను పెంచింది. బస్సు రూట్‌లోని స్టేజీల వారీగా రూ.5 నుంచి రూ.10 వరకు టికెట్ ధరను పెంచుతున్నట్టు వెల్లడించింది. పెంచిన ధరల ప్రకారం.. సిటీ ఆర్డినరీ, మెట్రోఎక్స్‌ప్రెస్, ఈ- ఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మొదటి మూడు స్టేజీల వరకు రూ.5, నాలుగో స్టేజీ నుంచి రూ.10 అదనపు చార్జీలను ప్రయాణికుల నుంచి వసూలు చేయనుంది. మెట్రోడీలక్స్, ఈ మెట్రో ఏసీ సర్వీసుల్లో ఒక్కో టికెట్‌పై మొదటి స్టేజికీ రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు చార్జీని వసూలు చేయనున్నారు.

పెంచిన చార్జీలు సోమవారం నుంచి అమల్లోకి వస్తాయని ఆర్టీసీ వెల్లడించింది. ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఇన్నాళ్లూ రూ.10గా ఉన్న కనీస టికెట్ ధర రూ.15కు పెరగనుంది. కాగా, ఎలక్ట్రిక్ బస్సులు, వాటికి మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమయ్యే నిధుల కోసం సిటీ బస్సుల్లో చార్జీల పెంపునకు అనుమతినివ్వాలని టీజీఎస‌ఆర్టీసీ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం సెప్టెంబరు 23నే ఆమోదించినట్టు తెలిసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తిరిగే సిటీ బస్సుల్లో రోజుకు కనీసం 28 లక్షల మంది ప్రయాణాలు చేస్తుంటారు. ఇందులో 18లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణాలు చేస్తున్నారు. మిగిలిన వారిలో 2 లక్షల మంది నెలవారీ బస్ పాస్‌లు, డే పాస్‌లతో ప్రయాణాలు చేస్తుండగా 8 లక్షల మంది టికెట్లు కొనుగోలు చేసి ప్రయాణాలు సాగిస్తున్నారు. చార్జీల పెంపుతో ఒక్కో ప్రయాణికుడిపై నెలకు రూ.300-500 వరకు అదనపు భారం పడే అవకాశం ఉంది. సిటీ ఆర్డినరీ బస్సుల్లో స్టాప్‌ల వారీగా మొదటి స్టాప్‌కు 10, 15, 25 చొప్పున చార్జీలు వసూలు చేస్తుండగా చార్జీల పెంపుతో రూ.15, 20, 30కి చేరనున్నాయి. ఆ తర్వాత నాలుగో స్టేజీ నుంచి రూ.30 టికెట్ రూ. 40కి పెరగనుంది. మహాలక్ష్మితో ఉచిత ప్రయాణాలు అందిస్తున్న ఆర్టీసీ.. చార్జీలను ఈ స్థాయిలో పెంచడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

# ఆయిల్‌పామ్ పంటలతో నూనె అవసరాలను తీర్చుకోవచ్చు

**ప్రస్తుతం రూ.లక్షన్నర కోట్ల విలువైన నూనె దిగుమతి**

**ఆయిల్‌పామ్‌లో అంతర పంటలూ వేసుకోవచ్చు: తుమ్మల**



**అశ్వారావుపేట/హైదరాబాద్, అక్టోబరు 4:** "దేశంలో నూనె ఉత్పత్తుల కొరత ఉంది. విదేశాల నుంచి ఏటా లక్షన్నర కోట్ల విలువైన నూనెలను దిగుమతి చేసుకుంటున్నాం. ఇది దేశీయ అవసరాల్లో 70శాతంగా ఉంది. దేశంలో నూనె అవసరాలను ఆయిల్‌పామ్ పంటల సాగు ద్వారా తీర్చవచ్చు" అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లింగాలపల్లిలో టీఎస్ ఆయిల్‌పామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఆయిల్ పామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 13 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలుంటే.. ఇందులో తెలుగు రాష్ట్రాల్లోనే 10లక్షల ఎకరాలు ఉండటం గర్వకారణమన్నారు. వచ్చే మూడేళ్లలో మరో 10 లక్షల ఎకరాల్లో ఈ తోటలను విస్తరించి దేశంలోనే నెం.1 స్థాయికి చేరాలనే కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం మన దేశంలో ఉత్పత్తి అవుతున్న నూనె దేశీయ అవసరాల్లో 30శాతంగానే ఉందని 70% నూనె ఉత్పత్తులు విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. దేశీయ నూనె అవసరాలను తీర్చేందుకు ఆయిల్‌పామ్ తోటల విస్తరణ ఒక్కటే మార్గమని, అందులో భాగంగానే తెలంగాణలోని 31 జిల్లాల్లో తోటలను విస్తరించేందుకు కేంద్రం అనుమతులు పొందామని పేర్కొన్నారు. రైతులు ఆయిల్‌పామ్ తోటలతో పాటు వక్క, జాజి, ఆవకాడ, మెకాడమియా లాంటి అంతర పంటలు, ఇతర ఉద్యాన పంటలను వేసుకోవడం ద్వారా అత్యధిక అదనపు ఆదాయాన్ని పొందవచ్చని

# మార్వాడీలకు అండగా ఉంటాం: కిషన్‌రెడ్డి

**గవర్నర్‌తో కలిసి గోశాల, వెటర్నరీ ఆస్పత్రి ప్రారంభం**



**తిరుమలగిరి, అక్టోబరు 4:** హైదరాబాద్‌లో కొంతమంది పనికట్టుకుని మార్వాడీ గోబ్యాక్ అంటూ గొడవలు చేయడం మంచి పద్ధతి కాదని, మార్వాడీలకు బీజేపీ ఎప్పుడూ అండగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బొల్లారం వెటర్నరీ ఆస్పత్రిని శనివారం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. జైన్ సామాజికవర్గ సభ్యులు గోసేవకు ప్రాధాన్యం ఇచ్చి గోశాల ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. జైనులందరూ సనాతన చెందిన వారేనని తెలిపారు. భారతీయ సంస్కృతిలో గోవుకు

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**రాయపర్తి, అక్టోబర్ 4**
పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ఈరోజు రాయపర్తి మండలంలోని పలు గ్రామాలను సందర్శించి, మృతుల కుటుంబాలను పరామర్శించారు..సన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు విక్రమ్ రెడ్డి గారి తండ్రి, గ్రామ మాజీ సర్పంచ్ బీస్మా రెడ్డి గారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, గ్రామానికి చేరుకుని వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.తరువాత ఎమ్మెల్యే గారు రాయపర్తి మండలంలోని పాణ్యం నాయక్ తండా గ్రామం వెళ్లి, అక్కడి గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్ నాయక్ గారి కుమారుడు గణేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, పార్టీ తరపున అన్ని విధాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి మనిషి ప్రాణం అమూల్యం. కుటుంబ సభ్యులను కోల్పోవడం తీరని లోటు. ఈ కష్ట సమయంలో దేవుడు మీ అందరికీ ధైర్యం ఇవ్వాలి, అని అన్నారు..ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు, గ్రామస్థులు, పాల్గొన్నారు..

# మద్దెల ఆధ్వర్యంలో ఓజి చిత్రం విజయోత్సవ సంబరాలు

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 4**
పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రం సూపర్ హిట్ అయిన సందర్భంగా శనివారం స్థానిక పూర్ణ పిక్చర్ ప్యాలెస్ లో మైటీ మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో ఓజి చిత్ర విజయోత్సవ కేకును కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ కోట్లాదిమంది అభిమానుల హృదయాలలో చెరగని ముద్రవేసిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అత్యద్భుతమైన నటుడే కాకుండా మంచితనం మానవత్వం సేవా తత్పరతలు మూర్తిభవించిన విలువలు కలిగిన మహా మనిషి అని కొనియాడారు. సినీ రంగంలో ఆయన స్థానం సుస్థిరమైనదని అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా, నిజాయితీ నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడిగా పేద ప్రజలకు అవసరత ఉన్నవారికి తాను అందిస్తున్న విశిష్టమైన సేవలు చారిత్రాత్మకమైనవని పేర్కొన్నారు. ఓజి చిత్రం అఖండ విజయం సాధించి, బ్లాక్ బస్టర్ హిట్ కావడం శుభ పరిణామమనిప్రముఖ అంబేద్కర్ వాది జాతీయ ట్రేడ్



యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు ఉద్ఘాటించారు.ఈ విజయోత్సవ సంబరాలలో మైటీ మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని మెగా కాంపౌండ్ వీరాభిమాని మైటీ మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతో పాటు అపరబాలు అల్లి శంకర్, సినీ నటులు చిత్రపురి సొసైటీ కార్యదర్శి తాండూర్ ధనరాజ్, దళిత అభ్యుదయ నాయకుడు మందా హనుమంతు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దాసరి శ్రీను, శ్రీనాథ్, నాగరాజు, శంకర్ లతోపాటు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 4**
రానున్న జడ్పిటిసి ఎంపిటిసి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడే అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం క్లబ్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపించాలని ప్రతి కార్యకర్త నాయకుడు ఏకమై పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకొచ్చిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అశ్వారావుపేట, ఇల్లందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కమిటీల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశానికి ముందు దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అకాల మరణాన్ని చింతిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీలు మోతుకూరి ధర్మారావు, నాగ సీతారాములు, టీపీసీసీ సభ్యులు బాల శౌరి, ఏనుగుల అర్జునరావు, తోట దేవి ప్రసన్న, పసుపులేటి వీరబాబు, గడిపల్లి కవిత, కొత్వాల్ శ్రీనివాస్, కోనేరు చిన్ని, యడవల్లి కృష్ణ, బిక్కసాని నాగేశ్వరావు, జలీల్, మొహమ్మద్ ఖాన్, చీకటి కార్తీక్, రామ్ లక్ష్మణ్, సురేష్ నాయక్, గద్దల రమేష్, నూకల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం


**బలమైన అభ్యర్థులను ఎంపిక చేయండి - 5న ఖమ్మంలో జరిగే ఆహ్వానసంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 4**
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని గ్రామకమిటీలు వార్డు కమిటీలను అప్రమత్తం చేసి పోటీ చేసిన ప్రతి స్థానంలో సిపిఐ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో జరిగిన లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాల ముఖ్యనాయకుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు జిల్లాలో సిపిఐని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రజలు కార్మికుల పక్షాన సిపిఐ అనుబంధ ప్రజా కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాలే సిపిఐ అభ్యర్థుల గెలుపుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమన్వయంతో వచ్చే పార్టీలు రాజకీయ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నిత్యం ప్రజల్లో మమేకమయ్యే పార్టీ సిపిఐ ఒక్కటేనని అన్నారు. కొత్తగూడెం నియోజక వర్గంలో ఎమ్మెల్యే కూనం నేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో అన్ని వర్గాల ప్రజల సమస్యలను ప్రస్తా విస్తూ వాటి పరిస్కారం కోసం కూన ంనేని చేస్తున్న కృషిని ప్రజ ల్లోకి తీసు౼ెళ్లాల న్నారు. సర్పంచి, ఎంపిటిసి, జడ్పిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యత మండల గ్రామ కమిటీల దేనని ఈ ఎంపికలో ఎలాంటి వత్తిళ్లకు తావివ్వొద్దని సూచించారు. బలమైన అభ్యర్థులను, ప్రజల్లో ఉండే వారిని ఎంపిక చేసి పోటీలో నిలబెట్టి గెలిపించుకోవడం ద్వారా ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని గుర్తించాలన్నారు. డిసెంబర్ నెల 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నామని, బహిరంగ సభ విజయవంతం కోసం ఆదివారం ఖమ్మంలో ఆహ్వానసంఘం సమావేశం నిర్వహిస్తున్నామన్నారు, ఈ సమావేశానికి జాతీయ రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, ఆహ్వానసంఘం సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలనీ సూచించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, భూక్య దస్రు, మండలాల కార్యదర్శులు ధీటి లక్ష్మీపతి, కోమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ధనలక్ష్మి, జక్కుల రాములు, రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు గండ్ర పరామర్శ



**జయశంకర్,భూపాలపల్లి,అక్టోబర్ 4**
గణపురం మండలం, చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు గారి మాతృమూర్తి కీ.శే శారద దేవి గారు మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి మధుసూదన్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు.అదే విధంగా కర్కపల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే రాయపాటి నాగేశ్వర్ రావు గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే విధంగా టేకుమట్ల మండలం, దుబ్యాల గ్రామ మాజీ సర్పంచ్ బిళ్ళకంటి ఉమేందర్ రావు గారి మాతృమూర్తి కీ.శే.సుగుణమ్మ గారు మరణించగా వారి అంతిమయాత్రలో పాల్గొని ఉమేందర్ రావు గారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం మొగుళ్ళపల్లి మండలం పెద్దకోమటిపల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే మెరుగు మొగిలి గారి కుటుంబ సభ్యులను పరామర్శించారువారి వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రిమాత దేవాలయం ముందు అన్నసంతర్పణ



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 4**
విజయదశమి ఉత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా శనివారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రైటర్ బస్తి ప్రాంతంలో ఉన్న త్రిమాత దేవాలయం ముందు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని పరిసర ప్రాంతాల నుండి భారీగా ప్రజలు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు కార్మికులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్!



**దేవరుప్పుల, అక్టోబర్ 4**
పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వద్లకొండ తార,, కాంగ్రెస్ జిల్లా యువజన నాయకులు ఇప్ప పృథ్వీ రెడ్డి,నీర్మాల కాంటెస్టెడ్ సర్పంచ్ వద్లకొండ ప్రశాంత్,నీర్మాల గ్రామ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి కాంగ్రెస్ క్రియాశీల నేతలు తీర్పెల్లి కొండల్ రెడ్డి, ఎద్ల శ్రీను సహా మరికొందరు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో BRS పార్టీలో చేరటం జరిగింది .ఝాన్సీరెడ్డి, యశస్వినీ రెడ్డి వైఖరి పట్ల తీవ్ర ఆవేదనతో పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదని ఆవేదనతోనే తాము పార్టీ వీడుతున్నామని తెలిపారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేయటంజరిగింది.ప్రతీ ఒక్క కార్యకర్త ఇంటి ఇంటికి తిరిగి ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ అసత్యప్రచారాలతో అధికారం లోకి వచ్చి 22 నెలలు అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవటంతో నేడు ప్రజలకి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసి రానున్న ఎలక్షన్లో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ఈ హామీలు ఏమయ్యాయి అని నిలదీయాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మాతృవియోగం

**హన్మకొండ, అక్టోబర్ 4**



నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారి మాతృమూర్తి శ్రీమతి కాంతమ్మ గారు పరమపదించినారు. హన్మకొండలోని ఎమ్మెల్యే గారి నివాసం వద్ద శనివారం రాత్రి 9.00 గంటల నుండి పార్థీవదేహాన్ని ప్రజలు,అభిమానుల సందర్శనార్దం ఉంచుతారు. అనంతరం ఆదివారం మధ్యాహ్నం హన్మకొండలోని పద్మాక్షమ్మ గుట్ట పక్కన గల శివముక్తి ధామ్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబసభ్యులు తెలియజేశారు.

# సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది

- 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు, పవన్, లోకేశ్, మాధవ్
- ఆటో డ్రైవర్లకు సాయం-పేద కుటుంబాలకు భరోసా
- సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్న సీఎం చంద్రబాబు



విజయవాడ : తమది పేదల ప్రభుత్వం అని, ప్రతి పేదవాడి జీవితంలో మార్పు తీసుకురావడం లక్ష్యంగా పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా దేశంలో ఎక్కడా లేని సంక్షేమం ఆంధ్రప్రదేశ్‌లో అందిస్తున్నామని పేర్కొన్నారు. విజయవాడ సింగ్‌నగర్‌లో జరిగిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రూ.436 కోట్లను 2.9 లక్షల ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు ఎక్కువగా పేదవారేనని, వారికీ ఆర్థిక సాయం అందించడమే ఈ పథకం ఉద్దేశమని సీఎం తెలిపారు. "ఏడాదికి రూ.15,000 సాయం ఇవ్వడం వల్ల వారికి కొంత ఊరట లభిస్తుంది. ఇది పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్య" అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. "చెప్పిన పని చెప్పినట్లు చేసే ప్రభుత్వం కూటమిదే, ఎవరికి లంచాలు ఇవ్వకుండానే అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి" అని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రహదారులు గుంతలతో నిండిపోయాయని, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చంద్రబాబు మండిపడ్డారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.2,000 కోట్లు ఖర్చుపెట్టి రహదారులను బాగు చేశామని చంద్రబాబు వివరించారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, భవిష్యత్తులో ర్యాపిడో, ఉబర్ తరహాలో కొత్త యాప్ తీసుకువచ్చి డ్రైవర్లకు మెరుగైన వ్యాపారావకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు. ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో ఉన్న అమ్మాయిలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుతోందని చెప్పారు. "స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయింది. రాష్ట్రంలో మహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్నారు" అని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థను తీసుకొచ్చాం. దీని ద్వారా 750 ప్రభుత్వ సేవలు నేరుగా ప్రజలకు అందుతున్నాయి. సాంకేతికతను పేదల కోసం ఉపయోగించడం మా ప్రభుత్వ లక్ష్యం" అన్నారు. యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా రక్షణ అందించే ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచడం, అదే మా సిద్ధాంతం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది" అని ఆయన స్పష్టం చేశారు. "గత ఐదేళ్లు విధ్వంస కాలం. దుర్మార్గులు అధికారంలో ఉంటే అభివృద్ధి శూన్యం. ప్రజలు అలాంటి శక్తులు తిరిగి రాకుండా కాపాడుకోవాలి" అన్నారు.

# తెలిసో తెలియకనో ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారు

**చిరంజీవిపై బాలకృష్ణ వ్యాఖ్యలు..**

**పరోక్షంగా స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు**

**ఎమ్మెల్యేలను నియంత్రించాల్సిన బాధ్యత ఇంచార్జి మంత్రులపైనే ఉంటుంది**

**ఎలాంటి విమర్శలు వచ్చినా సరే ఆయా శాఖల మంత్రులు గట్టిగా స్పందించాలి**

**సీఎం చంద్రబాబు నాయుడు**



**తొవ్వ అమరావతి అక్టోబర్ 04:**
అసెంబ్లీలో చిరంజీవిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరోక్షంగా స్పందించారు. ఏపీ కేబినెట్ భేటీ అనంతరం వివిధ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అసెంబ్లీలో తెలిసో తెలియకనో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడారని అన్నారు. తమ జిల్లా పరిధిలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలను నియంత్రించాల్సిన బాధ్యత ఇంచార్జి మంత్రులపైనే ఉందని సూచించారు. ఎమ్మెల్యేలతో మంత్రులకు రాజకీయ సమన్వయం ఉండేలా చూసుకోవాలన్నారు. శాఖాపరంగా ఎలాంటి విమర్శలు వచ్చినా సరే ఆయా శాఖల మంత్రులు గట్టిగా స్పందించాలని చంద్రబాబు నాయుడు సూచించారు. చరిత్రలో తొలిసారిగా 93 శాతం రిజర్వాయర్లను నింపామని అన్నారు. విజన్ 2047కు పెట్టుకున్న 10 సిద్ధాంతాల్లో ఇదో కీలక పరిణామమని వ్యాఖ్యానించారు. చామ్ విధానంలో పట్టణాభివృద్ధికి చేపట్టిన నిర్మాణాలను ఇతర శాఖలు అందిపుచ్చుకోవాలని సూచించారు. పూర్వోదయ పథకంలో ఏపీకి స్థానం లభించిందని మంత్రులకు చంద్రబాబు తెలిపారు. ఈ పథకం ద్వారా ఉద్యాన, ఆక్వా రంగాల్లో రాష్ట్రానికి రూ.65 కోట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. పశువుల హాస్టళ్ల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన విజయవాడ ఉత్సవ్ తరహాలో అన్ని ప్రాంతాల్లోనూ ఈవెంట్లు నిర్వహించాలని సూచించారు. స్థానిక పండుగలను ప్రోత్సహించేలా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఈవెంట్లను నిర్వహించాలన్నారు. కడపలో జిందాల్ ఉక్కు పరిశ్రమను 2028కల్లా పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు.

# వరదలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు

**శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలకు ఉప్పొంగిన నాగావళి నది**

**- బొడ్డేపల్లి రైల్వే అండర్‌పాస్‌లో వరదలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు**



**తొవ్వ అమరావతి అక్టోబర్ 04:**
తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీకాకుళం జిల్లా సిగడం మండలంలోని పొందూరు–బోడ్డేపల్లి రైల్వే అండర్ పాసేజ్?లో నాగావళి వరద నీరు భారీగా చేరడంతో శ్రీకాకుళం – తాడివలస ఆర్టీసీ బస్సు మధ్యలోనే నిలిచిపోయింది. ఎంతసేపటికీ బస్సు ఇంజన్ స్టార్ట్ అవకపోవడంతో బెలమాం నుంచి జేసీబీ రప్పించి స్థానికలు బస్సును బయటకు పంపించారు. ప్రతీ ఏడాది ఈ ప్రాంత ప్రజలకు అండర్ పాసేజ్ నీటి సమస్య వస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలానే ఆమదాలవలస మండలంలోని లొద్దలపేట, బెలమాం పొందూరు మండలంలోని తాడివలస, గంగ్రేడు, లత్సయ్యపేట, వెంకమ్మపేట, విజయనగరం జిల్లా సంతకవిటి మండలంలోని కావలి, వాల్తేరు తదితర గ్రామాల నుంచి శ్రీకాకుళం పట్టణానికి వివిధ పనుల కోసం వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఆమదాలవలస, సరుబుజ్జిలి మండలాల్లో వంశధార వరద నీరు పోటెత్తింది. దీంతో నదీపరివాహక ప్రాంతాల్లో పంటపొలాలు నీటి మునిగాయి. పురుషోత్తపురం వద్ద ఇసుక ర్యాంపు సమీపంలో జేసీబీ మరమ్మతులకు గురికావడంతో వరనీటిలోనే ఇరుక్కుంది. ఆమదాలవలస మండలం చెవ్వకులపేట, ఆనందపురం, రామచంద్రాపురం, పొన్నంపేట బట్టేరు నవనంపాడు కనకముడిపేట గ్రామాల ప్రాంతాల పంటపొలాలు నీటి మునిగాయి. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం పాలవలస, రావివలస, పెద్దపాలెం, చిన్నపాలెంలోనూ పంటలకు నష్టం వాటిల్లింది. చేతికందే సమయంలో పంట నీటిపాలు అయ్యిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వజ్రపుకొత్తూరు మండలంలో కురిసిన భారీ వర్షాలకు రాకపోకలు సాగించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. వరద ప్రవాహంతో శివరాంపురం గ్రామం జల దిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్డుపై వరద ఉధృతంగా ప్రవహించడంతో గ్రామస్తులు తాడు సాయంతోనే అష్టకష్టాలు పడుతూ రాకపోకలు సాగించారు. నిర్వాసిత గ్రామం ముంపునకు గురయింది. ఇళ్లలోకి పెద్ద ఎత్తున వరద చేరడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పాఠశాల ప్రాంగణమంతా జలదిగ్బంధమైంది. తోటపల్లి జలాశయం నిర్మాణంలో భాగంగా బాసంగి గ్రామాన్ని 2004లో నిర్వాసిత గ్రామంగా గుర్తించారు. పరిహారం అందకపోవడంతో చాలా మంది ప్రజలు గ్రామాన్ని విడిచి వెళ్లలేదు.



## గంజి మీద పడి 16 మంది చిన్నారులకు గాయాలు



తొవ్వ అమరావతి అక్టోబర్ 04:
దుర్గాదేవి మండపం వద్ద నిర్వహించిన అన్నదానం లో అపశృతి దొర్లింది. ప్రమాదవశాత్తు అన్నం గంజి మీద పడి 16 మంది చిన్నారులతో పాటు మహిళలకు గాయాలయ్యాయి. విశాఖ జిల్లా జాలరిపేట పిల్లా అన్నమ్మయ్య సంఘం వద్ద దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. శనివారం అన్నదానం నిర్వహించగా అక్కడికి వచ్చిన పిల్లలు, మహిళలపై ప్రమాదవశాత్తు వారిపై గంజి పడిరది. దీంతో వారికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం వెంటనే విశాఖలో కేజీహెచ్‌కు తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే వంశీకృష్ణ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ ప్రమాదంలో 6 గురికి తీవ్ర గాయాలు కాగా వారిని ఆసుపత్రిలో చికిత్స అందించి మిగతా వారికి చికిత్స అనంతరం వారివారి ఇళ్లకు పంపించారు. ఎన్టీఆర్ వైద్యసేవాల ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ గాయపడ్డ చిన్నారునలు పరామర్శించారు.

## ఘనముగ గ్యార్వీ పండుగ వేడుక

**తొవ్వ ,ఆక్టోబర్ 4**
అహ్లే సున్నత్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో శనివారము మహబూబాబాద్ పట్టణములో గ్యార్వి పండుగను ముస్లిములు ఘనముగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు గ్యార్వి పండుగను సూఫీ గురువు అబ్దుల్ ఖాదర్ జిలానీ జీవితాన్ని, బోధనలను స్మరించుకున్నారు. ఈ పండుగ ఇస్లామిక్ నెల రబీ అల్–అవ్వల్ పదకొండవ రోజున జరుపుకోవడం సంప్రదాయము. ఈ సందర్భంగా పట్టణ ముస్లిం మత పెద్దలు గ్యార్వి జెండా, సంధల్ ను, కంకర బోడ్ స్వర్గీయ షేక్ అలీ ఇంటి నుండి, శోభా యాత్రను పట్టణ పురవీధుల నుండి పాతబజారు రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న గార్వి గద్దెల వరకు జరిపి , గద్దెలపైకి జండాలు చేర్చి సాంప్రదాయ పద్ధతిలో ఫాతేహా ప్రార్థన నిర్వహించినారు. తదనంతరము జరిపిన సామూహిక భోజనాల కార్యక్రమంలో సుమారుగా 800 పేద ప్రజలు భోజనాలు చేసినారు. ఈ కార్యక్రమంలో మౌలన సయిద్ రిజ్వి అహ్మద్, ఇమ్రాన్, మహ్మద్ ఫరిద్, అసద్ అలీ ఖాన్, ఆసీఫ్,హరుణ్,ఖలిద్,ఖలిల్, ఇస్మాయిల్ నాయక్,రియాజ్, అన్వర్,అశ్రఫ్,గయాజ్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు

## జగన్ హయాంలో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు

**- ప్రభుత్వానికి భారమే.. అయినా భరిస్తాం..**

**- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి**




**తొవ్వ అమరావతి అక్టోబర్ 04:**
జగన్ హయాంలో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో పడిన ఇబ్బందులను ఆటో డ్రైవర్లు తమ దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. గ్రీన్ ట్యాక్స్ అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించారని చెప్పారు. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే గ్రీన్ ట్యాక్స్ సమస్యను పరిష్కరించామని వివరించారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం స్త్రీ శక్తి పథకం అమలు సమయంలో ఆటో డ్రైవర్ల గురించి ఆలోచన చేశామని తెలిపారు. ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తే ఆటో డ్రైవర్ల ఉపాధికి ఇబ్బంది అవుతుందని చర్చించామని పేర్కొన్నారు. కేబినెట్ మీటింగ్‌లో ఆటో డ్రైవర్ల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ క్రమంలోనే ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకం కింద ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏటా రూ.15వేలు ఇస్తున్నామని చెప్పారు. ఈ పథకం కోసం రూ.436 కోట్లు ఖర్చవుతుందని.. ప్రభుత్వానికి భారమే అయినప్పటికీ.. తమ ప్రభుత్వం ఆనందంగా మోస్తుందని తెలిపారు.

### దేశ రక్షణ కోసం భారత్ ఏ హద్దులన్నైనా మీరుతుంది

### - భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 04:**



పాకిస్థాన్ ను ఉద్దేశించి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ) మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులన్నైనా మీరుతుందని ఆయన గట్టిగా చెప్పారు. దేశ పౌరుల భద్రతకు, దేశ సమగ్రతకు ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకు దిగుతామో ఇప్పటికే నిరూపించామని అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్, ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అందుకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ భూభాగంలో భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసినప్పుడు తాము మతం చూడలేదని, కానీ పహల్గాంలో పౌరులను మతం అడిగి చంపారని రాజ్‌నాథ్ మండిపడ్డారు. తమ ప్రభుత్వం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని, సైన్యం జోలికిగానీ, సాధారణ పౌరుల జోలికిగానీ వెళ్లలేదని రాజ్‌నాథ్ చెప్పారు. మేం ఆ పని చేయాలనుకుంటే ఎప్పుడో చేసేవాళ్లమని, కానీ తాము అలా చేయలేదని అన్నారు.

# యువత కోసం రూ.62వేల కోట్లు

**- 'జన నాయక్' గౌరవాన్ని కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు?**

**- దేశ యువత కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి, యాంట్రప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించి 62 వేల కోట్ల విలువైన పథకాలను ప్రారంభించిన ప్రధాని మోదీ**

**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 04:**
ఆర్‌జేడీ పాలనలో బిహార్ విద్యాపరంగా వెనుకబడిరదని, అందుకే వలసలు పెరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఇలాంటి దుర్భర పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్‌డీఏ సర్కార్ పురోగతి మార్గం పట్టించిందని ప్రశంసలు కురిపించారు. శనివారం బిహార్‌లో యువత కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రారంభించిన ప్రధాని మోదీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీ సభ్యులు తరచుగా జన్ నాయక్ అని ప్రశంసిస్తారు. వాస్తవానికి ఇది ఓబీసీ నాయకుడ్కెన బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్?కు సంబంధించిన గౌరవనీయ పదం. దాన్ని ఇప్పుడు కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాల పట్ల బిహార్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని ప్రధాని మోదీ అన్నారు. కర్పూరి ఠాకూర్‌కు ఎవరూ జన్ నాయక్ అనే బిరుదు ఇవ్వలేదు. కానీ అది ఆయన పట్ల ప్రజల ప్రేమకు ప్రతిబింబం అని మోదీ వ్యాఖ్యానించారు. దివంగత నేత కర్పూరి ఠాకూర్‌కు గతేడాది మోదీ సర్కార్ భారతరత్న పురస్కారం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ నితీశ్ సర్కార్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. బిహార్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కొత్త నిర్ణయాలు తీసుకుందని, గత 20 ఏళ్లతో పోల్చితే, వచ్చే ఐదేళ్లలో ఉపాధి పొందుతున్న వారి సంఖ్యలను రెట్టింపు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. బిహార్ యువతకు స్వరాష్ట్రంలోనే ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నితీశ్ సర్కార్ ఆలోచన చేస్తోందన్నారు. 20-25 ఏళ్ల క్రితం బిహార్ విద్యావ్యవస్థపై జరిగిన విధ్వంసం గురించి ప్రస్తుత యువతకు తెలియకపోవచ్చని, ఆర్‌జేడీ లక్ష్యంగా మోదీ విమర్శలు గుప్పించారు. ఆర్‌జేడీ పాలనలో పాఠశాలలు మూతపడి ఉండేవని, ఉపాధ్యాయ నియామకాలు కూడా తక్కువగా జరిగేవని, అందుకే విద్యార్థులు రాష్ట్రం వదిలి ఇతర నగరాలకు వెళ్లాల్సి వచ్చేందని మోదీ అన్నారు. వేర్లు కుళ్లిపోతున్న చెట్టును పునరుద్ధరించడం చాలా కష్టమని, అయితే ఎన్‌డీఏ సర్కార్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి దిశగా నడిపించడానికి కృషి చేస్తోందన్నారు.



**యువత కోసం రూ.62వేల కోట్లు**
దేశంలో యువతకు సంబంధించిన పలు పథకాలకు ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆంత్రప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించి రూ.62వేల కోట్ల విలువైన పథకాలను దిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా ప్రారంభించారు. దేశంలో ఐటీఐల ఆధునికీకరణకు సంబంధించి 'పీఎం-సేతు' పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.60వేల కోట్లు వెచ్చించనుంది. దీనితో దేశంలోని వెయ్యి ప్రభుత్వ ఐటీఐల్లో ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్, ఇంక్యుబేషన్ వంటి వసతులు కల్పించనున్నారు. ప్రధాని మోదీ శనివారం 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 400 నవోదయ విద్యాలయాలు, 200 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 12 వందల ఒకేషనల్ స్కిల్ ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈ స్కిల్ ల్యాబ్‌లలో ఐటీ, ఆటోమోటివ్, వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్, టూరిజం వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. మరోవైపు బిహార్‌కు సంబంధించిన పలు పథకాలను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. విద్యార్థులకు ప్రతి నెల రూ.1000 ఇచ్చే 'ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయతా బత్తా యోజన', 4 లక్షలు వరకూ వడ్డీలేని రుణాలు ఇచ్చే 'స్టూడెంట్ క్రెడిట్‌కార్డు' వంటి పథకాలను ఆయన స్వయంగా ప్రారంభించారు.

# పాక్‌పై నిప్పులు చెరిగిన భారత్

**- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో నిరసనకారులపై పాక్ దళాల అణచివేత**

**- హింసాత్మక ఘటనల్లో 10 మందికి పైగా మృతి, పలువురికి తీవ్ర గాయాలు**

**- పాక్ చర్యలను తీవ్రంగా ఖండిరచిన భారత విదేశాంగ శాఖ**

**- మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ జవాబుదారీగా ఉండాలని డిమాండ్**

**- పీఓకేలో హింసపై పాకిస్థాన్ మానవ హక్కుల కమిషన్ ఆందోళన**



**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 04:**
పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో నిరసనకారులపై పాకిస్థాన్ దళాలు జరుపుతున్న అణచివేతను భారత్ తీవ్రంగా ఖండిరచింది. అక్కడి ప్రజలపై పాక్ సైన్యం దారుణాలకు పాల్పడుతోందని, ఈ హింసాత్మక ఘటనల్లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. గత కొన్ని రోజులుగా పీఓకేలో తమకు కనీస హక్కులు కల్పించాలని, వ్యవస్థీకృత అణచివేతను ఆపాలని కోరుతూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో ఇప్పటివరకు కనీసం 10 మంది పౌరులు మరణించగా, అనేకమంది గాయపడ్డారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. "పీఓకేలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిరసనలు, అమాయక పౌరులపై పాకిస్థాన్ దళాల దౌర్జన్యాలపై వస్తున్న నివేదికలను మేము గమనిస్తున్నాం. చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాల నుంచి వనరులను పాకిస్థాన్ ప్రణాళికాబద్ధంగా దోచుకోవడమే ఈ హింసకు అసలు కారణం" అని జైస్వాల్ విమర్శించారు. జమ్మూ కశ్మీర్, లడఖ్ ఎల్లప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని, భవిష్యత్తులో కూడా అలాగే ఉంటాయని ఆయన పునరుద్ఘాటించారు. పీఓకేలో జరుగుతున్న భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ తప్పకుండా జవాబుదారీగా ఉండాలని భారత్ డిమాండ్ చేసింది. మరోవైపు, పాకిస్థాన్‌కు చెందిన మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీపీ) కూడా పీఓకేలో హింసపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులు, భద్రతా సిబ్బంది మరణాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాపాడాలని పేర్కొంది. నిరసనకారులతో పాక్ ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం కావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

# టోల్‌గేట్ల వద్ద కొత్త రూల్స్..

**- టోల్‌గేట్ల వద్ద ఫాస్టాగ్‌పై కేంద్రం రెండు కొత్త నిబంధనలు**

**- ఫాస్టాగ్ లేని వాహనాలకు యూపీఐతో చెల్లించే అవకాశం**




**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 04:**
జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన కబురు చెప్పింది. టోల్‌గేట్ల వద్ద ఫాస్టాగ్ చెల్లింపుల విషయంలో రెండు కీలకమైన కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ఈ మార్పుల వల్ల ఫాస్టాగ్ లేని వాహనదారులకు కొంత ఊరట లభించనుంది. కొత్త నిబంధనలు నవంబర్ 15 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఇప్పటివరకు ఫాస్టాగ్ లేని వాహనాలు టోల్ ప్లాజాల వద్ద సాధారణ రుసుముకు రెట్టింపు మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించాల్సి ఉండేది. కేంద్రం ఈ నిబంధనను సవరించింది. ఇకపై ఫాస్టాగ్ లేనివారు నగదు రూపంలో చెల్లిస్తే యథావిధిగా రెట్టింపు రుసుము వసూలు చేస్తారు. అయితే, వారికి యూపీఐ ద్వారా చెల్లించే కొత్త అవకాశాన్ని కల్పించారు. యూపీఐ ద్వారా చెల్లింపు జరిపితే సాధారణ రుసుముకు 1.25 రెట్లు చెల్లిస్తే సరిపోతుంది. ఉదాహరణకు, సాధారణ టోల్ రూ.100 అనుకుంటే, ఫాస్టాగ్ ఉన్నవారు రూ.100 చెల్లిస్తారు. ఫాస్టాగ్ లేనివారు నగదు ఇస్తే రూ.200, అదే యూపీఐ ద్వారా చెల్లిస్తే రూ.125 చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అదేవిధంగా, ఫాస్టాగ్ ఉన్న వాహనదారులకు కూడా కేంద్రం మరో కొత్త నిబంధనను తీసుకొచ్చింది. వాహనానికి ఉన్న ఫాస్టాగ్ ఖాతాలో తగినంత డబ్బు ఉన్నప్పటికీ, టోల్‌గేట్ వద్ద సాంకేతిక కారణాల వల్ల స్కానింగ్ వ్యవస్థ ఫెయిల్ అయి డబ్బులు కట్ కాకపోతే, ఆ వాహనదారులు ఎలాంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా వెళ్లిపోవచ్చు. ఈ నిర్ణయంతో టోల్ ప్లాజాల వద్ద సిస్టమ్ వైఫల్యాల వల్ల ప్రయాణికులకు కలిగే ఇబ్బందులకు తెర పడనుంది.

## ప్రధాని మోదీని ప్రశంసల్లో ముంచెత్తిన అమెరికన్

**- అమెరికాకు చెందిన క్లార్ ఆంథోనీ లూయిస్**



**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 04**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని ఓ అమెరికన్ ప్రశంసల్లో ముంచెత్తాడు. భారత్ తనకు ఐదేళ్ల వీసా ఇచ్చిందని చూపుతూ మోదీని మెచ్చుకున్నాడు. ఈ మేరకు అతను తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టాడు. ఆ పోస్టు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ పోస్టుపై నెటిజన్‌ల నుంచి రకరకాల స్పందనలు వస్తున్నాయి. అమెరికాకు చెందిన క్లార్ ఆంథోనీ లూయిస్.. భారత్ తనకిచ్చిన ఐదేళ్ల వీసాను చూపుతూ దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఆ ఫొటోకు క్యాప్షన్‌గా ప్రధాని మోదీపై ప్రశంసలను పెట్టారు. భారత ప్రధాని నరేంద్రమోదీ విదేశీ ప్రతిభకు ద్వారాలు తెరిచారని, కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాత్రం విదేశీ ప్రతిభను దేశం నుంచి వెల్లగొడుతున్నారని క్లార్ విమర్శించారు. క్లార్ పోస్టు వైరల్ అయ్యింది. నెటిజన్‌లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు వ్యంగ్యంగా, మరికొందరు హాస్యంగా, ఇంకొందరు గర్వంగా కామెంట్స్ చేస్తున్నారు. 'ఇక బెంగళూరు కొత్త సిలికాన్ వ్యాలీలా, ముంబై కొత్త లాస్‌ఏంజెలస్‌లా, ఢల్లీ కొత్త వాషింగ్టన్‌లా, కలకత్తా కొత్త న్యూయార్క్‌లా మారుతుంది' అని ఓ నెటిజన్ వ్యంగ్య పోస్ట్ చేశాడు. 'తొలిసారి భారత వీసా పొందినందుకు అభినందనలు' అని మరో యూజర్ పేర్కొన్నాడు. భారతదేశంలో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు స్థాపించే విదేశీయుల కోసం భారత్ లాంగటర్మ్ -1 వీసాలను జారీ చేస్తుంది. ఈ వీసా పారిశ్రామిక ఉత్పత్తులను, వాణిజ్య ఉత్పత్తులను భారత్ నుంచి కొనుగోలు చేయడానికి, భారత్‌లో అమ్ముకోవడానికి కూడా అనుమతి ఇస్తుంది. క్లార్ ఆంథోనికి భారత్ ఇచ్చింది ఇలాంటి లాంగ్ టర్మ్ వీసానే.

## ఫ్రెండ్‌ను కాల్చి చంపి వీడియో రికార్డ్



**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 04:**
లక్నో: ఒక వ్యక్తి తన స్నేహితుడ్ని కాల్చి చంపాడు. 11 సెకన్లలో మూడు బుల్లెట్లు పేల్చాడు. మరో వ్యక్తి దీనిని రికార్డ్ చేశాడు. హత్య తర్వాత నిందితులు ఆ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి పోలీసులకు సవాల్ విసిరారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 1న ఒక వ్యక్తి నేలపై పడుకుని ఉన్నాడు. సొంత స్నేహితుడు అతడి ఛాతిపై వరుసగా మూడు రౌండ్లు కాల్పులు జరిపాడు. దీనిని వీడియో రికార్డ్ చేస్తున్న వ్యక్తి 'డ్రాప్ ఇట్' అని అనడంతో అతడు కాల్పులు ఆపాడు. ఆ తర్వాత వారిద్దరూ కలిసి బైక్‌పై వెళ్లిపోయారు. అనంతరం నిందితులు ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్ అయ్యింది. కాగా, ఒకచోట పడి ఉన్న హతుడ్ని ఆదిల్‌గా పోలీసులు గుర్తించారు. అతడి కుటుంబం ఫిర్యాదుపై ఆరుగురిపై కేసు నమోదు చేశారు. కాల్పులకు ముందు ఆదిల్ అపస్మారక స్థితిలో ఉన్నాడా? లేక అతడ్ని చంపిన తర్వాత కాల్పులు జరిపి వీడియో రికార్డ్ చేశారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు ఆదిల్ హత్య వెనుక గల కారణాలు, నిందితులు వీడియో రికార్డ్ చేసి ఎందుకు వైరల్ చేశారు అన్నదానిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. పోలీసులను బహిరంగంగా సవాల్ చేసే ఇలాంటి చర్యల వెనుక వ్యవస్థీకృత ముఠాలు ఉండవచ్చన్న అనుమానం వ్యక్తం చేశారు. అలాగే అదే రోజున మీరట్‌లోని ఇతర ప్రాంతాల్లో మరో రెండు హత్యలు నమోద్కెనట్లు వెల్లడిరచారు.

## తీవ్ర తుఫానుగా శక్తి సైక్లోన్

**- గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు**

**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 04:**



అరేబియా సముద్రం లో శుక్రవారం ఏర్పడిన శక్తి సైక్లోన్ ఇవాళ తీవ్ర తుఫాను గా మారిందని భారత వాతావరణ విభాగం వెల్లడిరచింది. అయితే ఈ తుఫాను భారత తీరానికి దూరంగా పశ్చిమ దిశగా కదులుతోందని ఐఎండీ తెలిపింది. దాంతో భారత పశ్చిమ తీరానికి ముప్పు తప్పినట్లేనని స్పష్టంచేసింది. గడిచిన ఆరు గంటలుగా ఈ శక్తి తుఫాను గంటకు 13 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదులుతోందని ఐఎండీ అధికారులు తెలిపారు. ఇప్పుడు తీవ్ర తుఫానుగా మారడంతో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయని వెల్లడిరచారు. ప్రస్తుతం సైక్లోన్ శక్తి ద్వారకకు పశ్చిమం వైపు 420 కిలోమీటర్ల దూరంలో, పాకిస్థాన్‌లోని కరాచీకి పశ్చిమ దిశగా 290 కిలోమీటర్ల ఉందని చెప్పారు. కాగా శక్తి తుఫాను ఈ ఏడాది అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుఫానుగా నిలిచింది. రెండు రోజుల క్రితం అరేబియా సముద్రంలో ఈశాన్యం వైపు ద్వారకకు 240 కిలోమీటర్ల దూరంలో, పోరుబందర్‌కు 270 కిలోమీటర్ల దూరంలో అల్పపీడనం ఏర్పడిరది. అది వాయుగుండంగా బలపడి గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ తుఫానుగా మారింది. ఇవాళ తీవ్ర తుఫానుగా మారి పశ్చిమదిశగా కదులుతోంది.

## కష్టపడకుండా ఏదీ రాదు



'బయటనుంచి ఇండస్ట్రీకి వచ్చినవారి కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారు. కానీ ఇండస్ట్రీలో పుట్టి ఇండస్ట్రీలో పెరిగినవాళ్ల కష్టాలు ఎవరూ వినరు.' అని శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ వాపోయారు. ఇటీవలే 'ఇన్‌సైడర్ వర్సెస్ అవుట్‌సైడర్' అనే చర్చలో పాల్గొన్న ఆమె పై విధంగా స్పందించారు. 'వీళ్లు బయట నుంచి వచ్చినవాళ్లు. వీళ్లు సినీ పరిశ్రమకు చెందిన వాళ్లు అని విభజించడం నాకిష్టం లేదు. ఇక్కడ ఎవరి కష్టాలు వాళ్లకుంటాయి. %స్టార్ కిడ్స్ అయినంత మాత్రాన ఇబ్బందులు వుండవని ఎలా అంటారు? ఉన్నా మేం బయటపడం. ఎందుకంటే 'మేం కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ నమ్మరు. బయటనుంచి వచ్చినవారు ఇక్కడ నిరూపించుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తా. కానీ కష్టపడకుండా ఎవరికీ ఏదీ రాదు. వారికైనా మాకైనా.. అది ఎవరైనా అంగీకరించాల్సిందే.' అంటూ చెప్పుకొచ్చారు జాన్వీకపూర్.



## అతని వల్లే డ్యాన్స్‌లో పర్‌ఫెక్షన్!

ఇరవైఏండ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాల్లో భాగమైంది అగ్ర కథానాయిక తమన్నా. హీరోయిన్‌గా రాణిస్తూనే మరోవైపు ప్రత్యేక గీతాల ద్వారా యూత్‌లో క్రేజ్ దక్కించుకుంది. ఇటీవలకాలంలో 'స్త్రీ-2' చిత్రంలో 'ఆజ్ కీ రాత్..' పాట బాగా పాపులర్ అయింది. తమన్నా నటించిన 'డూ యూ వాన్నా పార్ట్‌నర్' అనే వెబ్‌సిరీస్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డ్యాన్స్‌లో తన ప్రతిభకు కారణం అల్లు అర్జున్ అని వెల్లడించింది. "బద్రీనాథ్' టైంలో డ్యాన్స్ విషయంలో బన్నీ బాగా ఎంకరేజ్ చేశారు. మంచి పర్‌ఫెక్షన్‌తో డ్యాన్స్ ఎలా చేయాలో అతని నుంచి నేర్చుకున్నా. ఆ సినిమా తర్వాత నాకు డ్యాన్స్ పరంగా చాలా ఆఫర్లొచ్చాయి. స్పెషల్ సాంగ్స్‌తో కూడా పాపులర్ అయ్యాను' అని చెప్పింది తమన్నా. ఈ ఏడాది 'ఓదెల-2' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది తమన్నా. ప్రస్తుతం ఈ భామ హిందీలో నాలుగు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.



### కల్కి-2 నుంచి దీపికా పడుకోన్ ఎందుకు తప్పుకుందంటే..

## ఇదీ అసలు కారణం

'కల్కి-2' నుంచి అగ్ర కథానాయిక దీపికా పడుకోన్‌ను తప్పించడం దేశవ్యాప్తంగా సినీ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు తెరతీసింది. అంతర్జాతీయ గుర్తింపు కలిగిన సమకాలీన భారతీయ తారల్లో దీపికా పడుకోన్ కూడా ఒకరు. బాలీవుడ్‌లో రాణిస్తూనే హాలీవుడ్‌లో కూడా కెరీర్‌ను బిల్డప్ చేసుకునే ప్రయత్నాల్లో ఉందీ భామ. దీంతో 'కల్కి-2' నుంచి ఆమె 'తీసివేత' వార్త సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారింది. అంతకుముందే ప్రభాస్-సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రానున్న 'స్పిరిట్' నుంచి దీపికాను తొలగించారు. ఈ వివాదం నడుస్తుండగానే 'కల్కి-2'లో దీపికా పడుకోన్ నటించడం లేదని మేకర్స్ ప్రకటించడంతో సినీ ప్రియులు షాక్‌కి గురయ్యారు. ఈ నేపథ్యంలో రెండు ప్రతిష్టాత్మక తెలుగు పాన్ ఇండియా చిత్రాల నుంచి దీపికా నిష్క్రమణం వెనక కారణలేంటోనని చర్చ మొదలైంది.

**20రోజులు పనిచేసిన తర్వాత..**

'కల్కి' తొలిభాగం షూటింగ్‌లోనే సీక్వెల్‌కు సంబంధించిన 30 శాతం చిత్రీకరణను పూర్తి చేసిన విషయం తెలిసిందే. ఇందులో దీపికా పడుకోన్‌పై తీసిన సన్నివేశాలు కూడా ఉన్నాయి. వీటికోసం ఆమె 20రోజుల పాటు పనిచేసింది. ఈ విషయాన్ని చిత్రబృందం పలు సందర్భాల్లో వెల్లడించింది. అయితే 'కల్కి-2'షూటింగ్ కోసం సన్నద్ధమవుతున్న తరుణంలో దీపికా పడుకోన్ తన రెమ్యునరేషన్‌ను 25 శాతం పెంచాలనే డిమాండ్‌ను ముందుంచింది. పారితోషికం విషయంలో అప్పటికే అన్ని ఒప్పందాలు పూర్తయి ఉండటంతో దీపికా డిమాండ్‌ను చిత్రబృందం తోసిపుచ్చింది. అయితే సీక్వెల్ విషయంలో దీపికా ఆలోచనలు వేరుగా ఉన్నాయన్నది ఆమె సన్నిహితుల మాట. తొలిభాగంలో దీపికా పడుకోన్ పోషించిన సుమతి పాత్రకు మంచి పేరొచ్చింది. అనుక్షణం వేదనాపూరితంగా కనిపించే తల్లిగా ఆమె నటన సర్వత్రా ప్రశంసలందుకొంది. దీంతో ఈ పాత్రకు తాను తప్ప మరో ప్రత్యామ్నాయం లేదనే భావనతో రెమ్యునరేషన్ పెంపుపై దీపికా పట్టుపట్టిందట. దీంతో ఆగ్రహానికి గురైన మేకర్స్ ఆమెను సినిమా నుంచి తప్పించారన్నది ఇన్‌సైడ్ టాక్. వీటితో పాటు తాను ఏడుగంటలు మాత్రమే పనిచేస్తానని దీపికా పెట్టిన డిమాండ్ పట్ల మేకర్స్ అసహనం వ్యక్తం చేశారనే వార్తలు వినిపిస్తున్నాయి.

### స్పెషల్ ఫ్లైట్‌లో

## సరదాగా..



స్టార్ హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే అభిమానుల్లో వచ్చే కిక్కే వేరు. తాజాగా చిరంజీవి, వెంకటేశ్ ఇద్దరూ ఇలాగే కలిసి ఫొటోలకు ఫోజులిచ్చారు. ప్రతి ఏడాదీ 80ల్లోని తారలంతా '80%o% రీ యూనియన్' పేరిట కలిసి సందడి చేయడం కొన్నేళ్లుగా వస్తున్న రివాజు. ఈసారి ఈ కలయిక చెన్నైలో జరుగనున్నది. అది ఎవరి ఆతిథ్యంలో అనేది మాత్రం తెలియాల్సివుంది. ప్రస్తుతం వీరిద్దరూ ఆ వేడుకకే స్పెషల్ ఫ్లైట్‌లో బయలుదేరారు. ఆ సందర్భంగానే స్టార్ హీరోలిద్దరూ విమానంలో ఫోజులిచ్చారు. 80ల్లో గొప్ప చిత్రాల్లో నటించిన కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్. నేటికీ వీరిద్దరి ప్రభ దిగ్విజయంగా సాగుతూనే ఉంది. ప్రస్తుతం చిరంజీవి నటిస్తున్న 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్రంలో వెంకటేశ్ అతిథి పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కానున్నది.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# అమ్మవారి లడ్డు కైవసం చేసుకున్న ప్రశాంత్ శేఖర్ రాజు రాజకుమారి

తొవ్వ,గార్ల అక్టోబర్ 04బీ



శ్రీ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక వర్ధకసంఘం భవనంలో అమ్మవారిని ఏర్పాటు చేసి నవరాత్రులు ఊరువాడ చల్లగా ఉండాలని నవ అవతారాలతో పూజలు నిర్వహించి పూజలు అందించిన మహాలడ్డు ప్రసాదాన్ని రావూరి ప్రశాంత్, ఎడ్ల రాజశేఖర్, ఎడ్ల రాజు, పువ్వాల రాజకుమారీలు సొంతం చేసుకున్నారు. అమ్మవారి మహాలడ్డు ప్రసాదం సొంతంచేసుకోవడం చక్కటి వరంగా భావిస్తున్నట్టు వారు తెలిపారు. శనివారం నిర్వహించిన అమ్మవారి నిమంజన కార్యక్రమంలో జై శివదుర్గ భవాని కమిటీ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి.

## బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్.

బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 4.



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నియమించే అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై, కార్యకర్తలపై ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు అన్ని విధాలుగా కృషిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి,అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ,ఎక్కవ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రజ%ా%ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి,స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కట్టుబడి ఉండాలన్నారు.

# మాజీ నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ వేమవరం ప్రసన్న రత్నాకర్ బాబురావు వర్ధంతి వేడుకలు



యాదాద్రి జిల్లా:రామన్న పేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 4

రమణ పేట మండల పరిధిలోని జనం పల్లి గ్రామంలో స్వర్గీయ వేమవరం ప్రసన్నా రత్నాకర్ బాబురావు 22 వ వర్ధంతి సందర్భంగా జనం పల్లి గ్రామంలో వారి కుమారుడు మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి యొక్క విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి యొక్క సేవలను గుర్తు చేసుకున్నారు. వారి యొక్క ఆశయ సాధనకు నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, సంగిశెట్టి సుదర్శన్, సింగిల్ విండో డైరెక్టర్ నక్క యాదయ్య, నాయకులు చలమల్ల లింగారెడ్డి, బొంత పాండు, పబ్బు వెంకటేష్, సింగం మల్లేశం, నక్క నరేందర్, నక్క మల్లయ్య, సింగం లింగస్వామి, బీరం రాజిరెడ్డి, మెడబోయిన మహేష్, బాతుక నరేష్, కూనూరు నవీన్, బీరం రాంరెడ్డి, నక్క రాములు, రేఖ వెంకన్న, చొప్పరి సైదులు, నక్క రాంనర్సయ్య, బైరు హరికృష్ణ చలమల్ల శివ శంకర్ రెడ్డి ఆగు శ్రీశైలం అక్కెనపల్లి ఉదయ్ చలమల్ల బిక్షం రెడ్డి చలమల్ల రవీందర్ రెడ్డి వంగాల యాదయ్య చొప్పరి లింగయ్య పండుగ అయిలయ్య అక్కెనపల్లి నరసింహా గట్టు ముత్తయ్య మెడబోయిన సర్వయ్య జక్కలు శ్రీశైలం మెడబోయిన నరేష్ ఎండి యూసుఫ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం.

## -మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్.

య్యారం,తోవ్వ,అక్టోబర్ 4.



తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మాజీ ఐటీ శాఖమంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడం పట్ల ఇల్లందు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ విచారం వ్యక్తం చేశారు.మా కుటుంబానికి సన్నిహితులైన రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం.అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినట్లు బయ్యారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఎన్నో సామాజిక సేవలను అందించారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వారని,వారు మృతి చెందే వరకు, ఎంతోమంది పేదలకు సేవ చేసి ఆదుకున్నారని,రాంరెడ్డి బ్రదర్స్ అంటే తెలియని వారు ఉండరని, రెండు తెలుగు రాష్ట్రాలలో పేరు ప్రతిష్టలు ఉన్న గొప్ప నాయకులని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్తపల్లి అబ్రహం జన్మదిన వేడుకలు



యాదాద్రి జిల్లా:రామన్న పేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 4

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిసిసి క్రిస్టియన్ మైనార్టీ సెల్ కన్వీనర్ కొత్తపల్లి అబ్రహం కుమార్ జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు బొడ్డు సురేందర్ రావు, ఎండి నాసర్, టెలికాంబోర్డు మాజీ డైరెక్టర్ గోదాసు శ్రీమన్నారాయణ,కోట సుధాకర్, బొడ్డు శంకరయ్య,ఎండి అక్రమ్,ఆముద లక్ష్మణ్, అనంత కుమార్,కొమ్ము శేఖర్, లవణం నరేందర్, కక్కిరేణి రవీందర్, ఎండి అజార్, లవణం సాయి తదితరులు పాల్గొన్నారు

# రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరేస్తాం......

## రాణా ప్రతాప్ రెడ్డి ...



చెన్నారావుపేట, అక్టోబర్ 04, తొవ్వ, న్యూస్:

చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ము తండా గ్రామ పంచాయితీకి చెందిన 30 కుటుంబాలు పాల్తీయ శశీందర్ గారి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూరాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలను సన్నద్ధం చేయడానికి, గ్రామాలలోవార్డుసభ్యులు,సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులను సిద్ధం చేయడానికిసమగ్రకార్యాచరణతో మండల స్టీరింగ్ కమిటీ పనిచేస్తుందని,కార్యకర్తలందరూ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేందుకు సిద్ధంగా ఉండాలని,గత ప్రభుత్వ బిఆర్ఎస్ మరియు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలలో ఎండగట్టి ముందుకు సాగాలని సూచించారు %ా% కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలలో ఎండగట్టి ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు,మురహరి విజయ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,అచ్చ దయాకర్,తాళ్లపెల్లిరాము,కొంకిస విఘ్నేష్,జూలూరి మనీష్ ,బానోత్ రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి....

గిర్నిబావి జిబిఆర్ గార్డెన్ లో జరిగిన నల్లబెల్లి మండలానికి చెందిన మిత్రుడువర్ణంనర్సింహ రెడ్డి – సాయి ప్రసన్నవివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్,చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,చెల్పూరి రాజు, దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి,కొండపాక మధు,నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము,కిసరి సాంబరాజు,అచ్చ దయాకర్,కొంకిస విఘ్నేష్,జూలూరి మనీష్,సీనియర్ నాయకులు అన్న లింగన్న,మోకీడే ప్రభాకర్,నూతనకంటి శ్రీను,ముప్పారపు జగదీష్,బానోత్ రమేష్,వీరభద్రు,గొర్రె దూడాలు,పొగాకు విఘ్నేష్,అచ్యుత్,సకినాల నరేష్,కొత్తూరు ప్రభాకర్,మరియు తదితరులు పాల్గొన్నారు



## అన్నదాన సేవా సొసైటీ కి అన్నపూర్ణ పురస్కారం..



**తొవ్వ,కేసముద్రం ,అక్టోబర్ 04**: కేసముద్రం మండల కేంద్రంలో అయ్యప్ప అన్నదాన సేవ సొసైటీ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధరించిన స్వాములకు మండల కాలం పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిరాటంకంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ మేరకు మహాశాస్త సేవా ట్రస్టు హైదరాబాద్ డాక్టర్ సుదగాని రాజు గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ త్యాగరాయ గానసభ చిక్కడపల్లి లో నిర్వహించిన సమావేశంలో కేరళ రాష్ట్రం మాలికాపురత్తమ్మ మేల్ శాంతి మురళి నంబూద్రి, మలయాళ తాంత్రిక పీఠాధిపతి శివ నరసింహన్ తాంత్రి చేతుల మీదుగా అన్నదాన సేవా సొసైటీ బాధ్యులు అన్నపూర్ణ పురస్కారం -2025ను అందుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప అన్నదాన సేవా సొసైటీ బాధ్యులు మాట్లాడుతూ మహాశాస్త్ర అన్నపూర్ణ పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఏటా మండల కేంద్రంలో శ్రీధర్మశాస్త అయ్యప్ప దేవాలయంలో నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి వారి కృషితో నేడు అన్నపూర్ణ పురస్కారం అందుకోవడం జరిగిందని చాలా సంతోషంగా ఉందని అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులు అందరికీ ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అన్నదాన సేవ సొసైటీ బాధ్యులతోపాటు సీనియర్ గురుస్వాములు కొత్తపల్లి శేఖర్, జనగాం వెంకట్ గౌడ్, రుద్ర శ్రీకాంత్ లకు గురు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప అన్నదాన సేవా సొసైటీ అధ్యక్షులు ఓలం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి యాకుబ్ రెడ్డి, కోశాధికారి బోగోజు నాగేశ్వరా చారి, ఆలయ ధర్మకర్త గురు స్వామి చింత నాగేశ్వరరావు , వాంకుడోత్ బిచ్చ నాయక్, చింత సాయి పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులనే గెలిపించండి.

### -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు.

బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 4.



బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఎన్నికల జనరల్ బాడీ సమావేశం గంగారపు భిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు. మోకాళ్ళ మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అవకాశవాద పార్టీలను ఓడించి ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడ%శీ%లో గోరంగా విఫలమాయిందని, రైతులు పంటలు పండించుకోవడానీకి కావలసిన యూరియానుసకాలంలో అందించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆదివాసీ ప్రజల పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా వారు సేద్యం చేసుకుంటున్నా భూములను ఆక్రమించుకుందని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా తిరిగి మరోసారి ప్రజలను మోసపుచ్చడానికి వస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ ఎంఎల్ నూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాకన్న,సూర్ణపాక రాంబాబు,పూనెం చిన్న లింగన్న,చింత కృష్ణ,రాంబాబు,స్వర్ణపాక రమేష్, సీమల చంద్రయ్య,మోకాళ్ళ సారయ్య, వాసం కన్నయ్య,లక్ష్మీ సూరా పాషా, బిక్షం,పాశం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు

### వెన్నం విజయ భాస్కర్ రెడ్డి



### విద్యుత్ ఉద్యోగి బూరుగుల అంబేద్కర్

### కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తోవ్వ, నెల్లికుదురు, అక్టోబర్ 04**

సంఘం సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పనిచేస్తుందని సంఘం అధ్యక్షులు వెన్నం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన నెల్లికుదురు కు చెందిన విద్యుత్ శాఖలో జేఎల్ఎం గా విధులు నిర్వహిస్తున్న బూరుగుల అంబేద్కర్ నాన్న బూర్గుల యాకయ్య ఇటీవలే మృతి చెందారు. ఆయన కుటుంబానికి ఆర్థిక సహకారం అందించడం కోసం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు అంబేద్కర్ స్వగృహానికి చేరుకుని మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి చిన్న కుమారుడైన బూరుగుల రజిని కుమార్ కు ఉద్యోగుల సంఘం నేతలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ఆర్థిక పరిపుష్టి సాధించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. సంఘంలోని సభ్యుల కుటుంబాలకు భరోసాగా నిలుస్తుంది అన్నారు. అంతేకాకుండా గ్రామంలోని ప్రతి సేవా కార్యక్రమంలో తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కక్కర్ల లక్ష్మణ్ గౌడ్, సంఘం గౌరవ సలహాదారులు బీరవెల్లి వేణుధర్ రెడ్డి, పులి ప్రసాద్ పటేల్, సభ్యులు మయ్య ప్రదీప్ కుమార్ తదితరులున్నారు.

## అభ్యర్థుల సేకరణలో కురవి గ్రామ కాంగ్రెస్ పార్టీ,

### గెలుపే లక్ష్యంగా అందర్నీ కలుపుకొని పనిచేస్తాం

### హై కమాండ్ నిర్ణయం మేరకు కట్టుబడి ఉండాలి

### కురవి టౌన్ పార్టీ అధ్యక్షులు నారాయణ రాజేందర్,



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 4,**

కురవి 1 , 2 ఎంపీటీసీల స్థానాలకు అభ్యర్థుల వడపోత కార్యక్రమం నిర్వహించినట్లు కురవి టౌన్ పార్టీ అధ్యక్షులు నారాయణ రాజేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఆశావహుల పేర్లను దరఖాస్తు రూపంలో స్వీకరించామని తెలిపారు. ఒక్కో ఎంపీటీసీ ముగ్గురు లేక నలుగురు అభ్యర్థుల పేర్లను తీసుకొని మండల నాయకత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సూచనల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల కమిటీ ఎలక్షన్స్ స్క్రీనింగ్ కమిటీ అభ్యర్థులను ఖరారు చేస్తుందని ప్రజల్లో పేరు తోపాటు అంగ బలం, అర్థబలం, తోపాటు మొదటి నుంచి పార్టీకి. కష్టపడి పని చేస్తున్న వారిని కూడా గుర్తించి సెలెక్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ముఖ్య సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి అవిర మోహన్ రావు, ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు తుకారం నాయక్, దైద భద్రయ్య. కానుగంటి కృష్ణమూర్తి. లక్ష్మణ్ నాయక్. బుక్క నాగరాజు. బెడద వీరన్న. అనిల్. దయ్యాల శ్రీధర్. మిరియాల లక్ష్మయ్య. అశోక్. వీరన్న. తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా వ్యక్తి మృతి



**యాదాద్రి జిల్లా:వలిగొండబీ తొవ్వ ప్రతినిధి:అక్టోబర్ 4**

వలిగొండ మండల పరిధిలోని దుప్పలి గ్రామ మధిరఎర్రకాల్వ గ్రామానికి చెందిన గండల గణేష్ గురువారం వలిగొండ మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భార్య తల్లి ఇల్లయిన అత్తగారింటికి వెళ్లి భార్యతో తగాధపడి అదే రాత్రి హైదరాబాదులో తాను నివాసం ఉంటున్న ఇంటికి వెళ్లి ఉరివేసుకొని చనిపోయాడు. శుక్రవారం రాత్రి అనుమానస్పదంగా మృతి చెందడంతో పలు అనుమానాలు ఉన్నాయని మృతుని కుటుంబ సభ్యులు, భార్య కుటుంబ సభ్యులు మృతి పై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని విలేకరులకు తెలిపారు.

## భార్యను హత్య చేసిన కేసులో భర్త అరెస్ట్

### కేసముద్రం సీఐ సత్యనారాయణ



**తొవ్వ, నెల్లికుదురు, అక్టోబర్ 04**

మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన చీకటి స్వప్న ను గొడ్డలితో నరికి చంపిన కేసులో భర్త చీకటి నరేష్ ను అరెస్టు చేసినట్లు కేసముద్రం సీఐ సత్యనారాయణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై చిర్రా రమేష్ బాబు తో కలిసి విలేకరులకు వివరాలను వెల్లడించారు. వారు తెలిపిన కథనం ప్రకారం చీకటి నరేష్ గత కొంతకాలంగా గ్రామంలో కిరాణా షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో వారి కుమారుడు విక్రమ్ చెడు వ్యసనాలకు బానిసై తిరుగుతున్న క్రమంలో నరేష్ పలుమార్లు మందలిస్తుండగా భార్య అడ్డు చెపుతుందని, కుమారుడి ప్రవర్తన మారడం లేదని, భార్యను చంపితేనే కుమారుడు మారుతాడని ఆవేశంలో భార్య స్వప్నను గొడ్డలితో అతి కిరాతకంగా హత్య చేసినట్లు మృతురాలి సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని మండల కేంద్రంలోని డి మార్ట్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించిఅరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సిబ్బంది ఉన్నారు

## .స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తు పెట్టుకోము,

### స్వయంగానే ఎన్నికల బరిలోకి సిపిఐ పార్టీ,

### స్థానిక ఎన్నికల కు కార్యకర్తలు సమాయత్తం కావాలి,

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 4,**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఏ పార్టీతో పొత్తు లేకుండా స్వయం ప్రతిపత్తిగా ఎన్నికలకు వెళతామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్, నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వయంగా ఎన్నికల్లో పోటీ చేసి గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వేరే పార్టీల మీద ఆధారపడి మనల్ని మనం తక్కువ చేసుకోవడం మంచిది కాదని మన బలం కూడా ఎదుట పార్టీలకు చూపెట్టాలని కార్యకర్తలతో అన్నారు. ప్రజలు వారి కష్టాలు ఎర్రజెండా వారితోనే తీరుతాయని తెలిపారు. గూడులేని ప్రతివారికి గూడు చోటు గుడిసె ఇచ్చే బాధ్యత కమ్యూనిస్టులదేనని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎంపీటీసీలు జడ్పిటిసి లకు ఎన్నికలు ముందుగా జరుగుతాయని ఎంపీటీసీ లను గుర్తించిన అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉండాలని అశ్రద్ధ చేస్తే పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రజా వ్యతిరేక పాలనలో సాగిస్తున్నాయని రాష్ట్రంలో టిఆర్ఎస్ ఇంటికి పంపించినట్లు కేంద్రాన్ని కూడా ఇంటికి పంపించాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండు పార్టీలకు చోటు లేకుండా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, గ్రామ కార్యదర్శి బొల్లు వెంకన్న, నాయకులు కందుల యాకయ్య, నర్సింగ%శీ% గురువయ్య, జిన్నే వీరయ్య ,గజ్జి చంద్రయ్య, శ్రీను బుడిగ వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు స్పందించడంతో పోయిన బ్యాగు దొరికింది,

### కురవి పోలీసులకు కృతజ్ఞతలు, బాధితురాలు,

### ప్రయాణాలు చేసినప్పుడు అలెర్ట్ గా ఉండాలి

### రెండవ ఎస్ ఐ జయకుమార్,

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 4,**
ప్రయాణికులు ప్రయాణం చేసేటప్పుడు అలెర్ట్ గా ఉండి ఎక్కువ లగేజీలు ఉండకుండా చూసుకోవాలని విలువైన ఆభరణాలు చేతి బ్యాగులో ఉంచుకోవాలని కురవి స్టేషన్ రెండవ ఎస్సై జయ కుమార్ అన్నారు. శనివారం వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ సహన బేగం తన ఇద్దరు మనవరాళ్లతో కలిసి మహబూబాబాద్ లో ట్రైన్ దిగి ఆటోలో తమ స్వగృహం బేతోలు గ్రామానికి వచ్చి ఆటో దిగి ఇంటికి వెళ్లి తమ బ్యాగులు చూసుకోగా ఒక బ్యాగు మిస్ అయినట్లు గ్రహించి




వెంటనే కురవి పోలీస్ స్టేషన్ కు వచ్చి స్టేషన్ రెండవ ఎస్సై కి తెలపగా వెంటనే స్పందించిన రెండో ఎస్సై జై కుమార్. రమేష్, అనిత కానిస్టేబుళ్ల తో పాటు బాధితురాలని పోలీస్ వాహనంలో బంగ్లా తీసుకొని వెళు తుండగా పురుషోత్తమాయగూడెం గ్రామం దగ్గర ఆటో ని ట్రేస్ చేసి ఆటోలో ఉన్న బ్యాగును గమనించి బ్యాగులో ఉన్న వస్తువులు ఉన్నాయా లేవా అని చెక్ చేసుకొని ఆటోని పంపించేసి బాధితులని కురవి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి బ్యాగు లో ఉన్న వస్తువులు తులం బంగారం, రెండు స్మార్ట్ సెల్ ఫోన్లు, ఉన్నట్లు గుర్తించి బాధితురాలికి ఇచ్చి నట్లు అదనపు ఎస్ఐ తెలిపారు. పోలీసు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని బాధితురాలు తెలిపారు.

## కొత్తపేట టిమ్స్ హాస్పిటల్ని పరిశీంచిన మాజీ మంత్రి హరీష్ రావు

తొవ్వ : 04 అక్టోబర్,ఎల్బీనగర్ ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు స్థానిక ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డితో కలిసి కొత్తపేట నందు నిర్మాణంలో ఉన్న టిమ్స్ హాస్పిటల్ నందు పర్యటించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల తప్పుడు చర్యల వల్ల రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతున్నది.రేవంత్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా కేసీఆర్ ప్రారంభించిన టీమ్స్ ఆసుపత్రుల పనులు పూర్తి చేయడం లేదు.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.మీ రాజకీయాల కోసం ఆసుపత్రుల నిర్మాణం ఆపొద్దు.వరంగల్ హెల్త్ సిటీ,హైదరాబాద్ టిమ్స్ ఆసుపత్రులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేదంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు.రేవంతు పుణ్యమా అని బస్తీ దవాఖానలో పని చేసే డాక్టర్లు, స్టాఫ్ నర్సులు,ఉద్యోగులకు ఆరు నెలల నుంచి జీతాలు లేవు.కేసీఆర్ ప్రారంభించిన బస్తీ దవాఖానలు మూతపడాలన్నదే రేవంతు లక్ష్యమా అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మరియు నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు,సీనియర్ భారస నాయకులు,ఉద్యమకారులు,డివిజన్ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాళ్లు,పలు విభాగాల కమిటీ సభ్యులు,మహిళలు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం మంట కలిపిన కన్న కొడుకే కాలయముడై కన్న తల్లిని చంపినకసాయి

**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 4**
మంచాల మండలంలో ఆరుట్ల గ్రామంలో కన్నతల్లిని కడతీర్చినా కసాయికొడుకు తాగుడుకు బానిసై డ్రగ్స్ కు అలవాటై డబ్బులు ఇవ్వలేదని రాడుతో కొట్టి చంపిన కన్న కొడుకు మానుపాటి శ్రీకాంత్ కుటుంబ సభ్యులు వివరాలు తెలిపిన ప్రకారం జులాయిగా తిరిగి పని పాట లేకుండా తిరుగ్గుతున్న కుమారుణ్ణి తల్లి మందలించినందుకు చంపినాడు




## రాహుల్ ను అభినందించిన ఎమ్మెల్యే నాగరాజు

**తొవ్వ , హనంకొండ ,అక్టోబర్ 04:**
పేద కుటుంబం నుంచి కష్టాలు ఎదుర్కొంటూ, పట్టుదలతో చదువుకొని అంచలంచలుగా ఇంతటి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణం..అని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు , గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని మామునూరు గ్రామానికి చెందిన గాలి విజయలక్ష్మి %-% రవికుమార్ దంపతుల కుమారుడు గాలి రాహుల్ గ్రూప్-1 లో అసిస్టెంట్ ట్రెజరీ



ఆఫీసర్గా ఉద్యోగం పొందిన సందర్భంగా ఎమ్మెల్యే సత్కరించారు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అయన మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి కష్టాలు ఎదుర్కొంటూ, పట్టుదలతో చదువుకొని అంచలంచలుగా ఇంతటి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణం. ఈ విజయంతో తల్లిదండ్రులకు మాత్రమే కాకుండా, మామునూరు గ్రామానికి, వరంగల్ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికే పేరు ప్రఖ్యాతలు తెచ్చారు" అని అభినందించారు.ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ - విక్టర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన "మాజీ ఎమ్మెల్యే నన్నపునేని "



**తొవ్వ ,వరంగల్ తూర్పు నియోజకవర్గం అక్టోబర్ 04:**
కార్యకర్త కుటుంబాన్నిఅండగా వుండి వారికి అన్ని విధాలుగా ఆదుకుంటానని "మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు "శనివారం 42 డివిజన్ కు చెందిన నగనబోయిన చేరలు గత కొద్దిరోజుల క్రితం మరణించగా శనివారం వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు , ఈ కార్యక్రమంలో 42 డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యులు కుమార్, ఈశ్వరయ్య,మహేందర్, యాకయ్య,చందర్ మరియు బజ్జూరి రవి, 32 డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్ మరియు తదితరులు పరామర్శించారు

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మాతృవియోగం...



**నర్సంపేట, అక్టోబర్ 04, తొవ్వ, న్యూస్:**

నర్సంపేట, శాసనసభ్యులు దొంతిమాధవరెడ్డిమాతృమూర్తి కాంతమ్మ పరమపదించినారు. హన్మకొండలోని ఎమ్మెల్యేనివాసం వద రాత్రి9.00గంటలనుండిపార్ధీవదేహాన్నిప్రజలు,అభిమానులసందర్శనార్ధం ఉంచుతారు.రేపు మధ్యాహ్నం హన్మకొండలోని పద్మాక్షమ్మ గుట్ట పక్కన గల శివముక్తి ధామ్ స్మశాన వాటికలోఅంత్యక్రియలు నిర్వహిస్తారు.

## అలయ్.. బలయ్ వేడుకల్లో బజరంగ్ సేన

హైదరాబాద్, అక్టోబర్ 04: హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'అలయ్.. బలయ్' కార్యక్రమానికి బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు నేతృత్వంలో ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శుక్రవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఐటి ఇంచార్జ్ రజనీ, రామోజీ, బజరంగ్ సేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మనోజ్ మొగల్గిద్ది, బజరంగ్ సేన తెలంగాణ ఉపాధ్యక్షుడు రాఘవ, హైదరాబాద్ బజరంగ్



సేన యువ కార్యదర్శి నరేష్, బజరంగ్ సేన కార్యదర్శి బండారు హరి, సునీల్ తదితరులు పాల్గొని బండారు దత్తాత్రేయను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు బండారు దత్తాత్రేయను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అలయ్ - బలయ్ సాంస్కృతిక సామరస్యం ఐక్యత యొక్క స్ఫూర్తిని ప్రతిబింబింబించిందని ఆయన అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ సత్తా చాటాలి

### యానాల దామోదర్ రెడ్డి



యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి :అక్టోబర్ 4

వలిగొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం, మోత్కూర్ అడ్డగూడూర్ రామన్నపేట మండలాల ముఖ్య నాయకుల సమావేశం దేవిశ్రీ గార్డెన్ లో శనివారం బోడ సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ కి బలం ఉన్నచోట్ల ఎంపీటీసీలుగా, సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా పోటీ చేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు,నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని కోరారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నుండి కాంగ్రెస్తో ఈ రాష్ట్రంలో అవగాహనతో ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కలిసి పనిచేయడానికి సిపిఐ సిద్ధంగా ఉన్నదని సిపిఐ బలం ఉన్నచోట సిపిఐ ప్రాధాన్యతను గుర్తించి సీట్ల సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్తో పాటు సిపిఎం ఇతర వామపక్ష పార్టీలతో సర్దుబాటు చేసుకుని మతోన్మాద భారతీయ జనతా పార్టీని ఓడించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెడ చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్, ఏశాల అశోక్, మండలాల కార్యదర్శిలు సలిగంజి వీరస్వామి, అన్నపు వెంకటేష్, గోడల నాగభూషణం, రేఖల శ్రీనివాస్, దాసరి లక్ష్మయ్య, జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, ఎల్లంకి మహేష్, ఉప్పుల శాంతి కుమార్, చాపల అంజయ్య, పోలేపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, నరిగే యాదయ్య, సుద్దాల సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిట్లోకి న్యాయ సేవలు"

### కంబాలపెల్లిలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభోత్సవం .

### అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కృష్ణ తేజ్




**తొవ్వ మహబూబాబాద్ , అక్టోబర్ 03:**

ప్రజల వద్దకే న్యాయ సేవలు అందుబాటులోకి వచ్చినప్పుడే ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు న్యాయం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అవుతుందన్నరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కృష్ణ తేజ్ శనివారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభోత్సవం చేశారు , ఈ సందర్భంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆశయాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారు కూడా మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు న్యాయ సేవలు అందించేందుకు గాను గ్రామాల్లో లీగల్ ఎయిడ్ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు , ఈ క్రమంలోనే మహబూబాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా కంబాలపల్లి గ్రామపంచాయతిలో లో ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారు ఏదేని విషయంలో తాము న్యాయాన్ని పొందలేనప్పుడు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీనీ ఆశ్రయిస్తే ఎలాంటి ఖర్చులేకుండానే ప్రతివాదులకు నోటీసులు పంపించి తద్వారా న్యాయాన్ని పొందేందుకు ప్రయత్నిస్తామని, అదే విదంగా ఎవరైనా న్యాయవాదిని నియమించుకోలేని ఆర్థిక స్తోమత లేనప్పుడు సంస్థ వారే న్యాయవాదిని ఏర్పాటు చేసి న్యాయాన్ని పొందడానికి సంస్థ అవకాశం కల్పిస్తుందని చెప్పడం జరిగింది. లీగల్ ఎయిడ్ క్లినికులు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే సరైనటువంటి న్యాయాన్ని పొందగలుగలిగే అవకాశం ఉంటుందని అందుకనే మారుమూల ప్రాంతాలకు కూడా న్యాయ సేవాధికార సంస్థ చొచ్చుకొని పోయి న్యాయ సేవలను అందుబాటులోకి తేవడం ఎంతో సంతోషకరమైన విషయం అని, ప్రతి శనివారం లీగల్ ఎయిడ్ క్లినిక్ లో పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని వారి సేవలను ఉపయోగించుకోవచ్చని జడ్జి చెప్పారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ దీప్తి రెడ్డి, కంబాలపల్లి పంచాయతీ సెక్రెటరీ మయూరి, పారా లీగల్ వాలంటీర్స్ దొంతు శ్రావణ్ కుమార్, కొత్తపల్లి సిద్ధార్థ గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్

### వడ్డెబోయిన శ్రీనివాస్



**మహబూబాబాబాద్ ,ప్రభాతవార్త ,అక్టోబర్ 09:**

స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందుశనివారం నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును పరిశీలించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ దగ్గర నుండి పదహారేళ్ల వయసు వరకు అందరికీ టీకాలు సకాలంలో అందించాలని తెలిపినారు అలాగే వ్యాక్సిన్ లను కోల్డ్ చైన్ సిస్టం మెయింటెన్ చేయాలని సిస్టర్ లకు తెలియజేయడం జరిగినది వ్యాక్సిన్లు తగు మోతాదుల్లో ఇవ్వాలని ఇచ్చేటప్పుడు కరెక్టు పద్ధతిలో వేయాలని వేసిన తర్వాత ఒక అరగంట అబ్జర్వేషన్ చేసి మరల ఎప్పుడు రావాలో వ్యాక్సిన్ తారీకును తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరినారు అలాగే వ్యాక్సిన్ వేసిన వెంటనే తల్లిపాలను ఇవ్వకూడదని ఒక అరగంట తర్వాత ఇవ్వాలని కోరినారు వ్యాక్సిన్లు ఏఏ వ్యాధులకు వేస్తున్నాము ఆ విషయాలు తల్లిదండ్రులకు చెప్పాలి వ్యాక్సిన్ వేసిన దగ్గర చేయి వేసి రుద్దటం చేయొద్దని తల్లిదండ్రులకు చెప్పాలి జ్వరం కానీ వస్తే పారాసెటమాల్ సిరప్ త్రాగించాలని కోరినారుఈ వ్యాక్సిన్లు రిఫ్రిజిరేటర్ లో ఒక క్రమ పద్ధతిలో అమర్చాలని కోరినారు వ్యాక్సిన్లు పాడవకుండా వాటి వాటి స్థానాలలో భద్రపరచాలని కోరినారు వ్యాక్సిన్ తీసినప్పుడు ఐస్ ప్యాక్ మీదనే ఉంచాలని బల్ల మీద గాని పక్కకు కానీ పెట్టకూడదు వేడి తగిలినప్పుడు వ్యాక్సిన్ పాడవుతుంది కాబట్టి చల్లగా ఉండే ఐస్ ప్యాక్ మీదనే ఉంచాలని తెలిపినారు అన్ని వ్యాక్సిన్లు తప్పకుండా పిల్లలకు వేసి ప్రాణాంతక జబ్బుల నుండి కాపాడాలని కోరినారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం అరుణ నర్సింగ్ ఆఫీసర్ ముత్యాలమ్మ ట్రైని ఏఎన్ఎంలు ఆశాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు చేసిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### 55 మంది గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు టీషర్ట్స్ అందజేసిన సమ్మి గౌడ్

**తొవ్వ,కేసముద్రం, అక్టోబర్ 04**



:కేసముద్రం మండలం కల్వల గ్రామం లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాల నుండి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాల కమిటీ ఆహ్వానం మేరకు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,సోదరీమణులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు జిన్నా కిరణ్, ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్,కోశాధికారి మేకపోతుల మనీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గండి బబ్బి,కమిటీ సభ్యుల తో కలిసి జై భవాని మాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం కమిటీ సభ్యుల కోరిక మేరకు 55 టీ షర్టులను బహుగకరించి వచ్చే ఏడాది భవాని మాత ప్రతిమను ఇప్పిస్తానని వారికి మాటిచ్చారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆ జగన్మాత మాత ప్రత్యేక పూజలలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి కల్వల గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మా ఆహ్వానం మేరకు పిలిచిన వెంటనే మా పై ప్రేమతో మా గ్రామం పై ఉన్న మక్కువతో పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా చూడాలని ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సామల రాజు,అడ్డూరి శ్రీకాంత్,అడ్డూరి నవీన్, కూన పవన్,దిలీప్ చారి, విక్రమ్,మురళి,అరవింద్,గణేష్,రాజశేఖర్, శ్రీకాంత్,శ్రీను,వేణు, శ్రీపాల్,నరేష్,అజయ్, సాత్విక్,వినయ్,ప్రవీణ్, మనోజ్,గగన్,మహేష్, మనీష్,సాయి,వినయ్, కౌశిక్,గణేష్,కార్తీక్, వెంకటరెడ్డి,వెంకటేష్, అఖిల్,శ్రీకాంత్,సందీప్, శ్రీధర్,రాజు,నరేష్,వర్షిత్,వెంకటేష్,ప్రణయ్, కోటిరెడ్డి,రాజేష్, బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

### విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి గుగులోత్ కిషన్ నాయక్



**మహబూబాబాద్ టౌన్ ప్రభాతవార్త , అక్టోబర్ 04:**

విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందుతారని పూర్వ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు . శనివారం అనంతారం ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి అనిత అధ్యక్షతన వహించగా పూర్వ విద్యార్థిని కాడెం సింధు సారథ్యంలో ఈ కార్యక్రమం నాడు పనిచేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు పూర్వ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందుతారని అన్నారు.. హెచ్ఎం గా నాడు విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామ అభివృద్ధికి అనేక సామాజిక కార్యక్రమాలు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు పాఠశాల అభివృద్ధికి అనేక సేవలు అందించిన వారికి ప్రస్తుతం ఉన్న హెచ్ఎం జి అనిత రత్న కుమారి ఘనంగా సత్కరించడం జరిగింది అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గతంలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అందరూ కలిసి ఈరోజు గురువులను గుర్తుంచుకొని ఘనంగా సత్కరించడం అభినందనీయం ఈ సమాజానికి దిక్సూచి అని ఇది ఐక్యత ఈ సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని చిన్నతనంలో 5వ తరగతిలో చదువు చెప్పిన గురువులను గుర్తించి ఈరోజు అందరూ పిల్లలు కలిసి ఘనంగా సత్కరించడం అభినందనీయం ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింధుజ కృష్ణవేణి యమునా కళ్యాణి సౌజన్య స్వప్న నాగమణి యమునా హేమలత రజిత రాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్ అనుష సురేష్ రమ్యశ్రీ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఆటపాటలతో విందు భోజనాలతో ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు గురువులను సత్కరించి ఘనంగా నిర్వహించారు.

# మాజీ మంత్రి కి పాలకుర్తి ఎమ్మెల్యే ఘన నివాళి





**తొవ్వ ,పాలకుర్తి ,అక్టోబర్ 04:**
మాజీ మంత్రి వర్యులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి అకాలమరణం చెందడం తో శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని ఆయన నివాసంలో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు..తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర రాజకీయాల్లో విశిష్ట స్థానం సంపాదించిన మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి మృతి చెందడంతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొందన్నారు . ఆయన మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందించిన మహానేత. ఆయన ప్రజల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేశారు. పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఆయన సేవలు మరువలేనివి. ఆయన మరణం పార్టీకి తీరని లోటు, అని తెలిపారు. దామోదర్ రెడ్డి గారు చూపిన విలువలు, ఆయన ప్రజా సేవా తపన మనందరికీ మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుంది, అని అన్నారు..ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని

# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందన సభ



తొవ్వ , ప్రతినిధి ,అక్టోబర్ 04::
కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉన్నత ప్రతిభ కనబరిచి ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల లో వాకర్ అసోసియేషన్ సభ్యుడైన డోలి వెంకటేశ్వర్లు కుమార్తె డోలి సంధ్య గ్రూప్ 2 లో డిప్యూటీ తాహసిల్దారుగా ఎన్నికైన సందర్భంగా అదేవిధంగా మరో వాకర్ వాసం లక్ష్మయ్య కూతురు వాసం దేదీప్య ఇటీవల ప్రకటించిన



మెడిసిన్(2025) ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ప్రయత్నంలోనే మెడికల్ సీట్ సాధించడం తో ఇరువురిని వాకర్స్ అసోసియేషన్ సన్మానించారు . ఈ కార్యక్రమానికి యన్ .వెంకట్ రెడ్డి గారు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ ..గత 11 సంవత్సరాలుగా ఎదురుచూసిన, అనేక అడ్డంకులను అధిగమించి నిర్వహించిన గ్రూప్స్ పరీక్షలలో పేద కుటుంబం లో జన్మించి, మంచి ప్రతిభ కనబరిచి, డిప్యూటీ తాహసిల్దార్ పోస్ట్ కు ఎంపికైన కుమారి డోలి సంధ్య ని అభినందిస్తూ.... వారు భవిష్యత్తులో సివిల్స్ లక్ష్యం గా ప్రయత్నం చేయాలని, అదేవిధంగా ఉద్యోగ విధులలో పేద ,బలహీన వర్గాలకు సహాయ సహకారాలను అందించాలని ,ప్రమోషన్ల ద్వారా ఉన్నత మైన పదవిలోకి చేరుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మొదటి ప్రయత్నంలోనే మెడికల్ సీట్ ను పొందిన వాసం దేదీప్య , కడు పేదరికంలో నున్న ఆదివాసులకు, నిమ్న వర్గాల ప్రజలకు వైద్య వృత్తి లో అండగా ఉండాలని, అలాంటి వారిని ప్రేమ గా ఆదరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కోశాధికారి సోమ విష్ణువర్ధన్, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, సన్మాన గ్రహీతల తల్లిదండ్రులు వాసం లక్ష్మయ్య, డోలి వెంకటేశ్వర్లు , వాకర్ అసోసియేషన్ మిత్రులు పొనుగోటి రామకృష్ణారావు, దేవిడి మధుసూదన్ రెడ్డి, పులి దామోదర్, మద్దెర్ల రాజన్న, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, బూర్ల ప్రభాకర్, నల్లు దేవేందర్ రెడ్డి, నేతుల వెంకన్న, జిలుకర శ్రీహరి ,గుదె చంద్రమౌళి, వాసం నాగేశ్వరరావు, వేముల రవీందర్ , తదితరులు పాల్గొన్నారు ...




# ఆ ఫుడ్ తిని

## కాన్పూర్‌లో ఫుడ్ పాయిజన్..

### ఆస్పత్రిలో చేరిన ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్



కాన్పూర్: ఆస్ట్రేలియా ఏ జట్టుకు చెందిన ఫాస్ట్ బౌలర్ హెన్రీ థార్న్‌టన్‌కు ఫుడ్ పాయిజన్ FoodY oi+on అయ్యింది. దీంతో అతన్ని కాన్పూర్‌లోని ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్ట్రేలియా ఏ జట్టుతో ఇండియా ఏ వన్డే సిరీస్ ఆడుతున్న విషయం తెలిసిందే. థార్న్‌టన్ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడ్డాడు. సిటీలో ఉన్న రీజెన్సీ హాస్పిటల్‌లో చేర్పించినట్లు అధికారులు తెలిపారు. టీమ్ బస చేస్తున్న హోటల్‌లో ఆహారం తిన్న తర్వాత అతనికి ఉదర సంబంధిత సమస్యలు వచ్చినట్లు తెలుస్తోంది. తొలుత టీమ్ మేనేజ్మెంట్ ప్రాథమిక చికిత్స అందించింది. ఆ తర్వాత ఆస్పత్రిలో సీనియర్ల డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స కొనసాగింది. అయితే కాన్పూర్‌కు రావడానికి ముందే గ్యాస్ట్రో లక్షణాలతో థార్న్‌టన్ బాధపడుతున్నట్లు టీమ్ మేనేజర్ తెలిపాడు. ఈ ఘటన నేపథ్యంలో ఆస్ట్రేలియా టీమ్ మేనేజ్మెంట్ డ్యైట్ ప్లాన్‌లో మార్పులు చేసింది. మరో ముగ్గురు ఆటగాళ్లు కూడా ఉదర సంబంధిత వ్యాధులతో బాధపడ్డారు. కానీ వాళ్లను ఆస్పత్రిలో చేర్పించలేదు. ఆస్ట్రేలియా ఏ, ఇండియా ఏ మధ్య జరిగిన రెండో వన్డేలో .. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆస్ట్రేలియా విజయాన్ని నమోదు చేసింది. 1-1 తేడాతో రెండు జట్లు సమంగా ఉన్నాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగనున్నది.

# ముచ్చటగా మూడోసారి..

## విడాకులకు సిద్ధమైన షోయబ్ మాలిక్..?

పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్, టెన్నిస్ స్టార్ సానియా మీర్జా మాజీ భర్త షోయబ్ మాలిక్ ముచ్చటగా మూడోసారి విడాకులకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సానియాకు విడాకులు ఇచ్చిన అనంతరం షోయబ్ పాక్‌కు చెందిన నటి సనా జావెద్ ను గతేడాది మూడో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే పెళ్లైన ఏడాదికే సనాతో తన వివాహ బంధానికి స్వస్తి పలికేందుకు షోయబ్ సిద్ధమైనట్లు తెగ ప్రచారం జరుగుతోంది. షోయబ్ మాలిక్ తొలుత హైదరాబాద్‌కు చెందిన అయేషా సిద్దిఖీ ని 2002లో పెండ్లి చేసుకున్నాడు. అయితే.. 2010లో ఆమెతో వివాహ బంధానికి స్వస్తి పలికి సానియా మీర్జాను మనువాడాడు. 2010లో షోయబ్ మాలిక్, సానియా మిర్జాల వివాహం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. అనంతరం పాకిస్థాన్‌లోని సియాల్ కోట్‌లో వలీమా వేడుక జరిగింది. 2018లో ఈ దంపతులకు ఓ కుమారుడు (ఇజాన్) జన్మించాడు. అయితే.. షోయబ్ ప్రేమవ్యవహారాలతో విసిగిపోయిన సానియా అతడికి విడాకులు ఇచ్చేసింది. 'షరియా చట్టం'లోని 'ఖులా' పద్ధతిలో తన కూతురు షోయబ్‌కు డివోర్స్ ఇచ్చిందని సానియా తండ్రి ఇమ్రాన్ మిర్జా అప్పట్లో వెల్లడించిన విషయం తెలిసిందే. సానియాతో విడాకుల అనంతరం షోయబ్ మాలిక్ ముచ్చటగా మూడోసారి పెండ్లి చేసుకుని అందరికీ




# ఢిల్లీ గెలుపు

## ప్రొ కబడ్డీ సీజన్-12



చెన్నై: ప్రొ కబడ్డీ సీజన్-12 పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. గురువారం జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ జట్టు యుపి యోధాస్‌ను చిత్తుచేసింది. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ 43-26పాయింట్ల తేడాతో యుపి జట్టును చిత్తుచేసింది. ఢిల్లీ జట్టులో ఆశు మాలిక్(14పాయింట్లు), పవార్, అత్రాచలి ట్యాకిల్స్‌లో మెరిసారు. ఇక ఆ జట్టు ఏకంగా ఆరుసార్లు యుపి జట్టును ఆలౌట్ చేసింది. ఇక యుపి జట్టులో గగన్(12) ఒంటరి పోరాటం మినహా.. మిగతా ఏ ఒక్క రైడర్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఢిల్లీ జట్టు రైడ్‌ల ద్వారా 22పాయింట్లు సాధించడంతో పాటు ట్యాకిల్స్ ద్వారా మరో 11 పాయింట్లు చేజిక్కించుకుంది. ఇక యుపి జట్టు రైడ్‌లతో 20 పాయింట్లు సాధించినా.. ట్యాకిల్స్‌లో కేవలం 5పాయింట్లు మాత్రమే సాధించడంతో ఓటమిపాలైంది..

